


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


**ఏకంగా సెక్రటేరియట్‌లోనే లంచం.. ఏసీబీ చేతికి చిక్కిన ఉద్యోగి**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 245 | శుక్రవారం 11 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3




# రివ్యూలు కాదు.. రిజల్ట్స్ కావాలి!

రివ్యూలతో కాలయాపన వద్దు, ఫలితాలు చూపాలని కలెక్టర్లకు సీఎం స్పష్టీకరణ

'వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్'తో స్వర్ణాంధ్ర సాధన సాధ్యమన్న చంద్రబాబు

**ప్రో-యాక్టివ్‌గా పనిచేస్తూ, అభివృద్ధిలో జిల్లాలు, శాఖలు పోటీ పడాలని దిశానిర్దేశం**

**'సీఈఓ' గుర్తింపు కన్నా 'వాటర్ మ్యాన్' అని పిలిపించుకోవడమే తనకు సంతృప్తి అన్న సీఎం**

**నకిలీ ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని, వాస్తవ నివేదికలు ఇవ్వాలని అధికారులకు సూచన**

2వ పేజీలో..

## అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి నందిపత్రిక

"గంటల తరబడి చేసే రివ్యూలు కాదు... నాకు క్షేత్రస్థాయిలో ఫలితాలు కావాలి. రియాక్టివ్ (ప్రతిస్పందించే) పాలన నుంచి ప్రో-యాక్టివ్ (చురుకైన) పాలన దిశగా అధికారులు మారాలి. ఆలోచనలు అద్భుతంగా ఉన్నా, వాటిని అమలు చేయకపోతే అవి నెరవేరని ఆశలుగానే మిగిలిపోతాయి" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ప్రారంభమైన 8వ జిల్లా కలెక్టర్ల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. రెండు రోజుల పాటు మొత్తం 12 గంటల పాటు సాగే ఈ కీలక సదస్సులో తొలిరోజు, పాలనలో

# మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

## తవ్వుతున్న కొద్దీ అక్రమాలు

**డీఎస్సీ కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను ప్రజల ముందుకు తీసుకొస్తా: జగన్**

వివరాలు 2లో

**మెగా డీఎస్సీ ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయన్న జగన్**

**స్పోర్ట్స్ కోటా నిబంధనలను ఎందుకు మార్చారని ప్రశ్న**

**జూడో ఆట కింద 39 మందికి ఉద్యోగాలు ఇచ్చారని విమర్శ**



## ఏపీకి మరో కీలక రైల్వే ప్రాజెక్టు..

**కేంద్రానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ధన్యవాదాలు**



రేణిగుంట-అరక్కోణం మధ్య 3, 4వ రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం

ఏపీలో కనెక్టివిటీకి ఇది మరో పెద్ద ఊతమన్న సీఎం చంద్రబాబు

ఈ ప్రాజెక్టు కోసం రూ.1,157 కోట్లు కేటాయించినట్లు వెల్లడి

వివరాలు 2లో

## నాగబాబుకు కేబినెట్ హోదా కల్పిస్తూ ఉత్తర్వుల జారీ

ఏపీ గ్రీన్ కమిటీ చైర్మన్ గా నియమితులైన నాగబాబు

2లో



## స్వచ్ఛతాన్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి లోకేష్

అక్టోబర్ 2న విజయవాడలో భారీస్థాయిలో నిర్వహణ

2లో



## నారా లోకేశ్ అడ్డంగా దొరికిపోయారు



**డీఎస్సీ, ఏపీపీఎస్సీ పరీక్షల్లో భారీగా అక్రమాలు జరిగాయన్న అంబటి**

వివరాలు 2లో

**చంద్రబాబు, లోకేశ్ మౌనంగా ఉన్నారని మండిపాటు**

**ఉద్యోగాలను లోకేశ్ బఠానీలు అమ్మినట్టు అమ్మేశారని విమర్శ**

## లాల్ మందిర్‌ను టార్గెట్ చేశారు.. ఎర్రకోట వద్ద పేల్చారు..

# ఢిల్లీ బ్లాస్ట్ కేసులో కొత్త కోణం!



**2025 ఢిల్లీ పేలుళ్లలో ఎర్రకోట ఉగ్రవాదుల అసలు లక్ష్యం కాదు**

**చాందినీ చౌక్‌లోని లాల్ మందిర్ వద్ద దాడికి తొలుత ప్లాన్**

**ట్రాఫిక్, భద్రత కారణంగా చివరి నిమిషంలో ప్రణాళిక మార్పు**

2లో

**ఎన్ఐఏ చార్జిషీట్‌లో సంచలన విషయాలు వెల్లడి**

**ఆత్మాహుతి దాడిలో 11 మంది మృతి.. 29 మందికి గాయాలు**




# కూటమిలో జోష్

**సిక్కోలులో మొదలైన 'స్థానిక' ఎన్నికల వేడి**

**పోరుకు సిద్ధమవుతున్న పార్టీల శ్రేణులు**

**కేసులు, వర్గపోరు, పరాభవాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న వైసీపీ నేతలు**

**ఏకగ్రీవంపై జగన్ వార్నింగ్‌తో మాజీమంత్రులకు ముచ్చెమటలు**

త్వరలో స్థానిక సంస్థల సమరం మొదలు కానుండటంతో జిల్లా రాజకీయాలు రాజుకున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని మొత్తం నియోజకవర్గాలను క్లీన్‌స్వీప్ చేసి తిరుగులేని విజయం సాధించిన టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి.. అదేఊపుతో స్థానిక సంస్థలనూ కైవసం చేసుకునేందుకు రణరంగాన్ని సిద్ధం చేసుకుంటోంది. మరోవైపు, మొన్నటి ఎన్నికల్లో చతికిలపడిన ప్రతిపక్ష వైసీపీకి ఈ ఎన్నికలు ప్రాణసంకటంగా మారాయి. స్వీయ తప్పిదాలతో వరుస కేసులు, అరెస్టులు, అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతున్న ఆ పార్టీ నేతలకు.. 'ఎక్కడైనా ఏకగ్రీవమైతే వచ్చే అసెంబ్లీ టికెట్ గల్లంతే' అంటూ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హెచ్చరిక మరింత దడ పుట్టిస్తోంది.

**కూటమిలో పదవుల పండుగ**

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత.. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? ఎప్పుడు పదవులు చేపడదామా? అని మండల, గ్రామస్థాయి నాయకులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికల్లో విజయంపై ధీమాతో ఆశావహుల సంఖ్య భారీగా పెరిగింది.

## ప్రియాంక గాంధీ ఫేక్ వీడియోలు.. వాటిలో పెట్టుబడులు పెట్టొద్దంటూ ఆఫీస్ హెచ్చరిక

ఏఐ టెక్నాలజీతో ప్రియాంక గాంధీ ఫేక్ వీడియోల సృష్టి

కొన్ని పథకాలలో పెట్టుబడులు పెట్టాలంటూ మోసపూరిత ప్రచారం

ఇవి పూర్తిగా నకిలీవని స్పష్టం చేసిన ఆమె కార్యాలయం

వీటిని నమ్మి డబ్బులు పెట్టవద్దని ప్రజలకు హెచ్చరిక

అనుమానాస్పద పోస్టులను రిపోర్ట్ చేయాలని విజ్ఞప్తి

2లో



## ఏపీ మద్యం కేసులో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

2లో

మద్యం కుంభకోణం తీవ్ర ఆర్థిక నేరమన్న సుప్రీంకోర్టు

ఈడీతో పాటు రాష్ట్ర విచారణ బృందాల దర్యాప్తు సమాంతరంగా సాగడంలో తప్పు లేదని వ్యాఖ్య

బెయిల్ పిటిషన్ ను తిరస్కరించిన ధర్మాసనం



# కూటమిలో జోష్

మొదటిపేజీ తరువాయి

పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము పడిన కష్టాలు, చేసిన పోరాటాలను వివరిస్తూ నాయకులు ప్రొఫైల్స్ సిద్ధం చేసుకుంటున్నారు. మండలాల వారీగా ఎమ్మెల్యేలను కలిసి ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గతంలో పదవులు అనుభవించినవారు సైతం మరోసారి పాగా వేయాలని చూస్తున్నారు. ఎన్నికల వ్యూహాలకు కూటమి అధిష్ఠానాలు కూడా పదును పెడుతున్నాయి. రెండున్నరేళ్లుగా ఖాళీగా ఉన్న ఎచ్చెర్ల టీడీపీ ఇన్‌చార్జి బాధ్యతలను భర్తీ చేయడంతోపాటు, జనసేన సైతం స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్తలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**గతంలోనే నిలిచాం.. ఇప్పుడిక క్లీన్‌స్వీపే** వైసీపీ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు, పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురిచేసిన తీరు ప్రజలకు ఇంకా గుర్తుంది. నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ, జనసేన శ్రేణులు ప్రాణాలకు తెగించి పోరాడాయి. శ్రీకాకుళం నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలను టీడీపీ మద్దతుదారులు కైవసం చేసుకుని సత్తా చాటారు. నాడు అధికార దౌర్జన్యాలనే ఎదిరించిన వారంతా.. ఇప్పుడు కూటమి అధికారంలో ఉండటంతో జిల్లాలోని స్థానిక సంస్థలన్నింటినీ కైవసం చేసుకుని వైసీపీకి ఒక్క స్థానం కూడా దక్కకుండా చేయాలని పట్టుదలతో ఉన్నారు.

**వైసీపీకి కేసులు.. అజ్ఞాతాలు..** కూటమి శ్రేణుల్లో ఎన్నికల పండుగ వాతావరణం కనిపిస్తుంటే .. వైసీపీలో మాత్రం నిశ్శబ్దం అలుముకుంది. జిల్లాలోని కీలక నేతలంతా తీవ్ర వివాదాలు, పోలీసు కేసులతో సతమతమవుతున్నారు.

పలాసలో మాజీమంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ఓ గొర్రెలకాపరి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో స్వయంగా అప్పలరాజు జైలుకు వెళ్లిరావడం పార్టీ క్యాడర్‌ను కోలుకోలేని దెబ్బతీసింది. ఆమదాలవలసలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆయన సతీమణి వాణిశ్రీ, కుమారుడు చిరంజీవి నాగ్ ఓ భూ వ్యవహారంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొని, పోలీసుల అరెస్టు భయంతో అజ్ఞాతంలోకి వెళ్లడం జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చివరికి కోర్టు నుంచి బెయిల్ పొందినప్పటికీ, ఆ కుటుంబానికి ఉన్న రాజకీయ ప్రాభవం కాస్త పరాభవంగా మారిపోయింది. తమ్మినేని విషయమై కనీస మద్దతుగా వైసీపీ అధినేత జగన్ నోరు మెదపలేదు. ఆమదాలవలస వైసీపీ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ సైతం కేసుల పాలై అరెస్టయి, బెయిల్‌పై బయటకు వచ్చారు. ఇదంతా పాజిటివ్‌గానే ఎన్నికల్లో సహకరిస్తుందన్న గంపెడాశతో నాయకులు ఉన్నారు. కానీ ఈ పరిణామాలు.. ద్వితీయస్థాయి నాయకులు, కార్యకర్తలు.. పార్టీ శ్రేణులను మరింత నైరాశ్యంలోకి నెట్టాయి.

**ధర్మాన వ్యాఖ్యలు.. భగ్గుమన్న వర్గపోరు** జిల్లా వైసీపీలో గ్రూపు తగాదాలు తారస్థాయికి చేరాయి. సీనియర్ నేత, మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావు చేస్తున్న విచిత్ర వ్యాఖ్యలు క్యాడర్‌కు పాలుపోకుండా చేస్తున్నాయి. "నేను కూడా అరెస్టయితే.. సానుభూతితో సునాయాసంగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేస్తాను" అంటూ ఆయన చేసిన కామెంట్స్ పార్టీ అంతర్గత పరిస్థితికి అద్దం పడుతున్నాయి. మరోవైపు ఇచ్ఛాపురం నుంచి ఎచ్చెర్ల వరకు వర్గపోరు పతాకస్థాయికి చేరింది. "ఇతర జిల్లాల వైసీపీ నాయకులు మనపై పెత్తనం చేయడమేంటి?" అంటూ ధర్మాన ప్రసాదరావు తనయుడు బహిరంగంగానే వ్యాఖ్యానించడం దుమారం రేపింది. జిల్లాలో ధర్మాన సోదరుల వర్గం ఒకవైపు, విజయనగరానికి చెందిన మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వర్గం మరోవైపు చీలిపోయాయి.

**'ఏకగ్రీవం' అయితే సీటు గల్లంతే..** స్థానిక ఎన్నికల్లో కూటమికి ఎక్కడా చోటు ఇవ్వకూడదని, ఏ నియోజకవర్గంలోనైనా వార్డులు, పంచాయతీలు కూటమికి ఏకగ్రీవమైతే..

వచ్చే ఎన్నికల్లో ఆ నియోజకవర్గ ఇన్‌చార్జికి అసెంబ్లీ టికెట్ ఇచ్చే ప్రసక్తే లేదని వైసీపీ అధినేత జగన్ స్పష్టం చేశారు. ఈ కండిషన్ జిల్లా వైసీపీ మాజీమంత్రులు, నేతలకు నిద్రలేకుండా చేస్తోంది. క్షేత్రస్థాయిలో పోటీకి నిలబడేందుకు అభ్యర్థులే దొరకని దయనీయ స్థితిలో.. పోటీకి దింపకపోతే జగన్ టికెట్ కట్ చేస్తాడన్న భయం వెంటాడుతోంది. ఫలితం ఎలా ఉండబోతోందో తెలిసినా.. గత్యంతరం లేక అభ్యర్థుల ఎంపిక కసరత్తులంటూ 'మేకపోతు గాంభీర్యం' ప్రదర్శిస్తున్నారు.

# రివ్యూలు కాదు.. రిజల్ట్స్ కావాలి

మొదటిపేజీ తరువాయి

తీసుకురావాల్సిన మార్పులు, అభివృద్ధి లక్ష్యాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**'వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్'.. ఇదే మన మిషన్** ప్రజా సేవకులుగా అహంభావాలకు తావివ్వకుండా పనిచేయాలని సూచించిన ముఖ్యమంత్రి, నాయకత్వ లక్షణాలు ప్రదర్శించాలంటే ముందుగా యాజమాన్య బాధ్యత (ఓనర్‌షిప్) తీసుకోవడం అలవర్చుకోవాలని హితవు పలికారు. "ఫైల్ పెండింగ్‌లో ఉందంటే అభివృద్ధి పెండింగ్‌లో ఉన్నట్టే. ఫిర్యాదు పెండింగ్‌లో ఉందంటే ప్రజలకు న్యాయం ఆలస్యమవుతున్నట్టే. ప్రభుత్వాన్ని మభ్యపెట్టే నివేదికలు వద్దు, వాస్తవాలు నిర్భయంగా చెప్పండి. సమస్యను దాచిపెడితే అది పెద్దదవుతుంది, కానీ దానిపై బహిరంగంగా చర్చిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధారణ పరిపాలన కాదు, ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించాలి. ఇందుకోసం శాఖలు, జిల్లాలు, సెక్రటరీలు, కలెక్టర్లు ఒకరితో ఒకరు ఆరోగ్యకరంగా పోటీపడాలి. 'వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్'... ఇదే మనందరినీ స్వర్ణాంధ్ర లక్ష్యం వైపు నడిపిస్తుంది" అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

**'సీఈఓ' కన్నా 'వాటర్ మ్యాన్' గుర్తింపే ఆనందం** ఈ సందర్భంగా, సాగునీటి రంగంలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, ఎకనమిక్ టైమ్స్ పత్రిక ముఖ్యమంత్రిని 'సీఈఓ టు వాటర్‌మ్యాన్' అంటూ ప్రచురించిన కథనాన్ని ప్రస్తావించారు. దీనికి స్పందించిన సీఎం చంద్రబాబు, ఆ గుర్తింపు తనకు ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. "గతంలో గ్లోబల్ డ్రీమ్ కేబినెట్‌లో నా పేరు వచ్చినప్పుడు గానీ, నన్ను సీఈఓ సీఎం అన్నప్పుడు గానీ నేను ఇంతలా సంతోషించలేదు. రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు, భౌగోళిక అసమానతల కారణంగా నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలకు నీటిని అందించగలిగినప్పుడే నాకు నిజమైన సంతృప్తి. ఆ నీటి భద్రత, సంరక్షణ చర్యలను గుర్తించి 'వాటర్ మ్యాన్' అని పేరు పెట్టినందుకు సంతోషంగా ఉంది" అని ఆయన భావోద్వేగంగా అన్నారు. ఈ వ్యాఖ్యల అనంతరం సాగునీటి రంగంలో ముఖ్యమంత్రి కృషికి అభినందనగా సమావేశంలో ఉన్న కలెక్టర్లు, అధికారులు, మంత్రులు లేచి నిలబడి చప్పట్లతో (స్టాండింగ్ ఓవేషన్) గౌరవం తెలిపారు.

**టీమ్ విజయంతోనే అభివృద్ధి సాధ్యం** గడిచిన 27 నెలల్లో రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టామని, రూ.1.40 లక్షల కోట్లు సంక్షేమానికి, రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశామని సీఎం వివరించారు. "హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్-1, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీళ్లిచ్చాం. పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఈ విజయాలన్నీ ఏ ఒక్కరి వల్లో సాధ్యం కాలేదు. ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో పాటు మంత్రులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు అందరూ ఒక జట్టుగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది. ఇది టీమ్ సక్సెస్" అని చంద్రబాబు పేర్కొన్నారు.

**అవకాశాలను అందిపుచ్చుకుని, నకిలీ ప్రచారాలను తిప్పికొట్టాలి** ప్రతి జిల్లాలో 25 ప్రధాన ప్రాజెక్టులను, ప్రతి నియోజకవర్గంలో 10-15 ప్రాధాన్యతాంశాలను గుర్తించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్లకు ఆదేశించారు. జిల్లాలో 'గ్రోత్ ఇంజన్లను' గుర్తించి సంపద సృష్టించాలని సూచించారు. "టెక్నాలజీని అందిపుచ్చుకుని 'డీప్ టెక్ గవర్నెన్స్' ద్వారా నిర్ణయాల్లో వేగం, సేవల్లో నాణ్యత పెంచాలి. కొందరు పనిగట్టుకుని ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. వాటిని వెంటనే గుర్తించి, వాస్తవాలతో తిప్పికొట్టాలి. డీఎస్సీ-2025 విషయంలో ఇద్దరు మహిళా అధికారులు సమర్థంగా స్పందించి వాస్తవాలను ప్రజల ముందుంచారు. వారిని అభినందిస్తున్నాను" అని సీఎం అన్నారు. గత ప్రభుత్వ హయాంలోని 'జే బ్రాండ్' మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతిన్నదని, తాము కల్తీ బ్రాండ్లను రద్దు చేసి పారదర్శకత తీసుకొచ్చామని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో 54 శాతం లోటు వర్షపాతం నమోదైందని, నీటి భద్రత ఒక సవాలుగా మారిందని, అయినా తాగునీటి సరఫరాలో ఎలాంటి రాజీ పడబోమని హామీ ఇచ్చారు. సంక్షోభ సమయాల్లోనే కలెక్టర్ల నాయకత్వ పటిమ బయటపడాలని ఆయన పిలుపునిచ్చారు. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రస్తుతం 13.44 శాతంగా ఉన్న రాష్ట్ర వృద్ధిరేటును 15 శాతానికి తీసుకెళ్దామని ఆయన అధికారులలో స్ఫూర్తి నింపారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాన్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి లోకేష్

స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న విజయవాడలో భారీ స్థాయిలో నిర్వహించే స్వచ్ఛతాన్ పోస్టర్ ని మానవ వనరుల అభివృద్ధి, విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం రాత్రి గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి పరిధిలోని కరకట్ట పక్కన గల తమ నివాసంలో ఆవిష్కరించారు. స్వచ్ఛతా రన్‌లో పాల్గొనేవారు తమ పేర్లను రిజిస్టర్ చేసుకునేందుకు అమరావతిరన్నర్స్.కామ్ పోర్టల్‌ని కూడా మంత్రి లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఈ ఈవెంట్ నిర్వహించే అమరావతిరన్నర్స్ అధ్యక్షులు రమేష్ రావి, వారి బృందం సభ్యులు పాల్గొన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియమ్ వద్ద ఆ రోజు ఉదయం 5 గంటలకు స్వచ్ఛతా రన్ ప్రారంభమవుతుంది. 5కే, 10కే, 21.1కే (ఆఫ్ మేరాతన్) మూడు కేటగిరీలలో ఈ రన్ ని 'అమరావతి రన్నర్స్' వారు నిర్వహిస్తారు. బాలురు, బాలికలు, యువత ... అన్ని వయసుల వారు పాల్గొనడానికి అవకాశం కల్పిస్తారు. పాల్గొనేవారికి టీషర్ట్స్ తోపాటు బ్రేక్ ఫాస్ట్ కూడా ఏర్పాటు చేస్తారు. అన్ని విభాగాలలో విజేతలకు దాదాపు రూ.10 లక్షల విలువైన బహుమతులతోపాటు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తారు. పాల్గొన్నవారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తారు. ఈ రన్ లో పాల్గొనేవారు ఈ నెల 20వ తేదీ లోపల తమ పేర్లను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి.

## నారా లోకేశ్ అడ్డంగా దొరికిపోయారు

ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన డీఎస్సీ, ఏపీపీఎస్సీ పరీక్షల్లో ఎన్నడూ లేనంత స్థాయిలో భారీ అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని... విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ ఈ కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయారని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. డీఎస్సీ అక్రమాలపై ప్రభుత్వం మౌనం వహిస్తోందని... లోకేశ్ కు మంత్రి పదవిలో కొనసాగే అర్హత, హక్కు రెండూ లేవని మండిపడ్డారు. ఈ మొత్తం నియామక అక్రమాలపై తక్షణమే సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. డీఎస్సీపై ప్రతిపక్షాలు, అభ్యర్థులు ఆధారాలతో సహా ప్రశ్నిస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేశ్ ఏమీ మాట్లాడకుండా మత్తు ఇంజక్షన్లు తీసుకున్నట్లు మౌనం పాటిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఐఏఎస్ అధికారులను ముందరకు నెట్టి మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. "నారా లోకేశ్ ఉద్యోగాలను బఠానీలు అమ్మినట్లు మార్కెట్లో అమ్మేశారు. ఆయన దొరికిపోయిన దొంగ. రాజకీయాలకు, మంత్రి పదవికి ఎంతమాత్రం పనికిరారు" అని తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. లోకేశ్ ను భవిష్యత్తులో ముఖ్యమంత్రిని చేయాలని చూస్తున్నారని, ఒకవేళ ఆయనకు ఆ పదవి ఇస్తే ఏకంగా రాష్ట్రంతో పాటు దేశాన్నే అమ్మేస్తారని ఎద్దేవా చేశారు. లోకేశ్ వైఖరి వల్లే టీడీపీ సర్వనాశనం కాబోతోందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే జరిగిన డీఎస్సీలోనే వందలాది పోస్టులు అక్రమాలకు గురయ్యాయని, మళ్లీ మరో రెండు డీఎస్సీలు నిర్వహిస్తామని ప్రకటించడం నిరుద్యోగులను మోసం చేయడమేనని అన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ఆడుకున్న లోకేశ్ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని అన్నారు.

## ఏపీ మద్యం కేసులో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు సర్వోన్నత న్యాయస్థానంలో తీవ్ర విఘాతం ఎదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని వారు దాఖలు చేసిన పిటిషన్లను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నాయకత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. ఈ సందర్భంగా కేసు తీవ్రతను ప్రస్తావించిన సీజేఐ... ఇది తీవ్రమైన ఆర్థిక నేరమని వ్యాఖ్యానించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన ఆర్థిక అక్రమాల కేసుతో పాటు రాష్ట్ర పోలీసుల ప్రత్యేక విచారణ బృందాల (సిట్, సీఐడీ) దర్యాప్తు ఒకే సమయంలో సమాంతరంగా సాగడంలో తప్పులేదని కోర్టు తేల్చిచెప్పింది. నిందితులు ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్నారని న్యాయవాదులు తెలుపగా... ఈడీ కస్టడీ పూర్తయిన తక్షణమే సిట్ కస్టడీకి అప్పగించేలా ప్రొడక్షన్ వారెంట్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చిన ధర్మాసనం... సిట్ విచారణ ప్రక్రియ ముగిసిన అనంతరం నిందితులు సంబంధిత కింది కోర్టులోనే రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. కేసుకు సంబంధించిన అంశాలు, మెరిట్స్ ఆధారంగా మాత్రమే ఆ బెయిల్ దరఖాస్తును కింది కోర్టు పరిశీలిస్తుందని స్పష్టం చేసింది.

## బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి

తెలంగాణ అసెంబ్లీ వేదికగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం మరింత వేడెక్కింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో ఇటీవల అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న పరిణామాలు, ప్రతిపక్షాల వ్యవహారశైలి, ప్రభుత్వ భవిష్యత్ వ్యూహంపై కీలకంగా చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినట్లు చెబుతున్న ఓ ఫ్లాష్ సర్వే ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేల ముందు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలపై ప్రభుత్వం.. ఫ్లాష్ సర్వే చేయించిందని సీఎం రేవంత్‌రెడ్డి సమావేశంలో తెలిపారు. ఆ సర్వేలో రాష్ట్ర ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత కనిపించలేదని.. బదులుగా బీఆర్ఎస్ నేతల వ్యవహారశైలినే ప్రజలు తప్పుబట్టినట్లు తేలిందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదీన అసెంబ్లీ గేటు వద్ద చోటుచేసుకున్న పరిణామాలు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివాదం.. ఎర్రవల్లిలో చోటుచేసుకున్న శుద్ధీకరణ కార్యక్రమం వంటి అంశాలను సీఎం రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. ఈ ఘటనలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా ఎమ్మెల్యేలకు వివరించినట్లు తెలుస్తోంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అసెంబ్లీ కార్యకలాపాలను సజావుగా సాగనివ్వకుండా కుట్ర చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించినట్లు సమాచారం. మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఫామ్‌హౌస్‌లో సమావేశమై సభను అడ్డుకునే వ్యూహాన్ని రూపొందించారని ఆయన విమర్శించినట్లు తెలుస్తోంది. అధికారం కోల్పోయినప్పటికీ బీఆర్ఎస్ నేతలు తమ అహంకార వైఖరిని మార్చుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు సమాచారం. పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా వ్యవహరించారని.. మహిళా పోలీసు అధికారుల ఎదుట టీషర్టులు విప్పడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించినట్లు తెలుస్తోంది.

## లాల్ మందిర్‌ను టార్గెట్ చేశారు.. ఎర్రకోట వద్ద పేల్చారు.. ఢిల్లీ బ్లాస్ట్ కేసులో కొత్త కోణం!

దేశ రాజధాని ఢిల్లీని 2025లో కుదిపేసిన ఎర్రకోట సమీపంలోని బాంబు పేలుడు ఘటనలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సంచలన విషయాలను వెల్లడించింది. ఆ దాడిలో ఎర్రకోట అసలు లక్ష్యం కాదని, తీవ్రవాదులు మరొక ప్రదేశాన్ని టార్గెట్ చేశారని తన చార్జిషీట్‌లో పేర్కొంది. కేవలం ట్రాఫిక్ రద్దీ, కట్టుదిట్టమైన భద్రత కారణంగానే ఉగ్రవాదులు తమ ప్రణాళికను చివరి నిమిషంలో మార్చుకున్నారని తెలిపింది.

**అసలు లక్ష్యం లాల్ మందిర్** 2025 నవంబర్ 10న జరిగిన ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపిన ఎన్ఐఏ, కీలక ఆధారాలను కోర్టుకు సమర్పించింది. దాని ప్రకారం, ఉగ్రవాదుల అసలు లక్ష్యం చాందినీ చౌక్‌లోని ప్రసిద్ధ లాల్ మందిర్ (జైన దేవాలయం). పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని మొదట అక్కడికే తీసుకెళ్లారు. సాయంత్రం 6:37 గంటల సమయంలో వాహనం డ్రైవర్ లాల్ మందిర్ సమీపంలో వాహనాన్ని నిలిపేందుకు ప్రయత్నించినట్లు సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా రికార్డయింది. అయితే, ఆ సమయంలో ఆ ప్రాంతంలో విపరీతమైన రద్దీ ఉండటం, పోలీసుల భద్రత ఎక్కువగా ఉండటంతో వారి ప్లాన్ అమలు కాలేదు.

**ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడి** అసలు లక్ష్యం వద్ద దాడి సాధ్యపడకపోవడంతో డ్రైవర్ వాహనాన్ని చారిత్రక ఎర్రకోట వైపు మళ్లించాడు. సుమారు 13 నిమిషాల తర్వాత సాయంత్రం 6:50 గంటలకు, ఎర్రకోటలోని గేట్ నంబర్ 4 సమీపంలో వాహనాన్ని పేల్చివేశాడు. ఈ భయానక ఆత్మాహుతి దాడిలో 11 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోగా, మరో 29 మంది తీవ్రంగా గాయపడ్డారు.

**డీఎన్ఏ ఆధారాలతో గుర్తింపు** ఘటనా స్థలంలో లభించిన ఫోరెన్సిక్, డీఎన్ఏ ఆధారాలు ఈ కేసు దర్యాప్తులో కీలకంగా మారాయి. ఈ ఆధారాలను విశ్లేషించడం ద్వారా వాహనంలో ఉన్న ఆత్మాహుతి దళ సభ్యుడిని గుర్తించినట్లు ఎన్ఐఏ తన చార్జిషీట్‌లో పొందుపరిచింది. సీసీటీవీ ఫుటేజీ, శాస్త్రీయ ఆధారాలు ఈ ఉగ్రకుట్రను ఛేదించడంలో దర్యాప్తు సంస్థకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఈ చార్జిషీట్ ప్రస్తుతం కొనసాగుతున్న విస్తృత దర్యాప్తులో ఒక భాగం మాత్రమేనని, దాడి వెనుక ఉన్న పెద్ద కుట్రను ఛేదించే పనిలో ఉన్నామని అధికారులు తెలిపారు. ఈ ఘటన అనంతరం ఢిల్లీతో పాటు దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో భద్రతను గణనీయంగా కట్టుదిట్టం చేశారు. కేవలం ట్రాఫిక్ కారణంగా ఒక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెను ప్రమాదం నుంచి బయటపడటం గమనార్హం.

## ప్రియాంక గాంధీ ఫేక్ వీడియోలు.. వాటిలో పెట్టుబడులు పెట్టొద్దంటూ ఆఫీస్ హెచ్చరిక

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పేరుతో సామాజిక మాధ్యమాల్లో కొన్ని నకిలీ వీడియోలు విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. ఈ పరిణామంపై ఆమె కార్యాలయం తీవ్రంగా స్పందిస్తూ ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో సృష్టించిన ఈ వీడియోలను చూసి మోసపోవద్దని స్పష్టం చేసింది. కొన్ని సంస్థలు, పథకాలలో పెట్టుబడులు పెట్టాలని ప్రియాంక గాంధీ స్వయంగా ప్రోత్సహిస్తున్నట్లుగా ఈ నకిలీ వీడియోలను రూపొందించారు. ఇందుకోసం ఆమె ఛాయాచిత్రాలతో పాటు, ఏఐ ద్వారా ఆమె గొంతును (వాయిస్ క్లోనింగ్) అనుకరించారు. ఇవి అచ్చం ఆమె గొంతులాగే ఉండటంతో ప్రజలు నిజమని నమ్మే ప్రమాదం ఉందని ఆమె కార్యాలయం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వీడియోలు పూర్తిగా నకిలీవని, మోసపూరితమైనవని ప్రియాంక గాంధీ కార్యాలయం గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. వీటిని నమ్మి ఎవరూ నగదు పెట్టుబడులు పెట్టవద్దని విజ్ఞప్తి చేసింది. అలాగే, ఇటువంటి వీడియోలతో పాటు వచ్చే అనుమానాస్పద లింకులను అస్సలు క్లిక్ చేయవద్దని హెచ్చరించింది. సామాజిక మాధ్యమాల్లో ఇటువంటి పోస్టులు కనిపిస్తే వెంటనే వాటిని రిపోర్ట్ చేసి, ఆ ఖాతాలను బ్లాక్ చేయాలని ప్రజలకు సూచించింది. డీప్‌ఫేక్ సాంకేతికతను అడ్డుపెట్టుకుని ప్రముఖుల పేర్లతో సాగుతున్న ఆర్థిక మోసాల నుంచి ప్రజలను కాపాడేందుకే ఈ హెచ్చరిక జారీ చేసినట్లు వెల్లడించింది.

## ఉద్యోగుల పక్షాన ఉంటా..

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు ప్రభుత్వ ఆహ్వానం మేరకు సీఎంను కలిసి తమ సమస్యలను వివరించారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న పని ఒత్తిడిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని వివరించారు. పీఆర్సీ కమిటీ నివేదిక ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను కూడా జేఏసీ నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగ సంఘాల నాయకులపై పెరుగుతున్న ఒత్తిడి గురించి కూడా వివరించారు. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన సీఎం.. తాను ఎప్పుడూ ఉద్యోగుల పక్షానే ఉంటానని హామీ ఇచ్చినట్లు 'తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్' (టీఆర్ఈఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు కె. గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి తెలిపారు. ఆరు డీఏలపై త్వరలోనే ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు వెల్లడించారు. పీఆర్సీ కమిటీ నివేదిక కూడా వెంటనే తనకు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని సీఎం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సీఎం సానుకూలంగా స్పందించి హామీలు ఇవ్వడంపై టీఆర్ఈఎస్ఏ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని నేతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో టీఆర్ఈఎస్ఏ గౌరవాధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి ఉన్నారు. "గత మూడు రోజులుగా జరిగిన పరిణామాలపై ప్రభుత్వం ఫ్లాష్ సర్వే చేయించింది. బీఆర్ఎస్ నేతల తీరునే ప్రజలు తప్పుబట్టినట్లు సర్వేలో తేలింది. ప్రభుత్వంపై వ్యతిరేకత లేనట్లు తేలింది. ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోంది. దేశంలో వయోజనుల జనాభా 103 కోట్లుగా తేల్చారు. కానీ ఓటర్ల జాబితా మాత్రం 88 కోట్లుగా చూపుతున్నారు. దేశంలో 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయి" - సీఎల్పీ సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని సభను నిర్వహిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్? సభను సజావుగా జరగకుండా కుట్ర చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని వైసీపీ అధినేత జగన్ మరోసారి ఆరోపించారు. తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అసత్యాలు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఈ భారీ కుంభకోణానికి సంబంధించిన అన్ని ఆధారాలను త్వరలోనే సమగ్రంగా ప్రజల ముందుకు తీసుకొస్తానని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల తయారీ, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఒకే ఒక్క వ్యక్తికి/సంస్థకు ఎలా అప్పగిస్తారని జగన్ ప్రశ్నించారు. ఎస్‌సీఈఆర్‌టీ విభాగంలో పనిచేస్తున్న నవీన్ అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంక్ ఎలా వచ్చింది? అసలు మొదటి ర్యాంక్ సాధించిన నవీన్‌కు ఉద్యోగం ఎందుకు నిరాకరించారు? అని ప్రశ్నించారు. జీవో నంబర్ 4, జీవో నంబర్ 47లను తీసుకొచ్చి స్పోర్ట్స్ కోటా నిబంధనలను ఎందుకు మార్చారు? పరీక్షలు నిర్వహించకుండానే 372 మందికి నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు కట్టబెట్టడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? అని ప్రశ్నించారు. 'జూడో' అనే ఆట కింద ఏకంగా 39 మందికి అక్రమంగా సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. మెగా డీఎస్సీ అక్రమాలపై తమ పార్టీ ఆధారాలతో సహా నిలదీస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు కోపం వచ్చి బీపీ పెరుగుతోందని, మంత్రి నారా లోకేశ్ ను కాపాడుకోవడానికి ప్రభుత్వం తాపత్రయపడుతోందని జగన్ ఎద్దేవా చేశారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.

## ఏపీకి మరో కీలక రైల్వే ప్రాజెక్టు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రేణిగుంట-అరక్కోణం సెక్షన్‌లో మూడవ, నాలుగవ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని తిరుపతి, చిత్తూరు జిల్లాలకు మేలు జరగనుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఎన్డీయే డబుల్ ఇంజిన్, బుల్లెట్ ట్రైన్ సర్కార్ హయాంలో ఆంధ్రప్రదేశ్ కనెక్టివిటీకి మరో పెద్ద ఊతం లభించింది. రేణిగుంట-అరక్కోణం సెక్షన్‌లో 3వ, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఏపీ పరిధిలోని తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో 46 కిలోమీటర్ల మేర రూ.1,157 కోట్ల వ్యయంతో పనులు జరుగుతాయి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త లైన్ల నిర్మాణంతో రైళ్ల రద్దీ తగ్గడమే కాకుండా, రైళ్ల రాకపోకల్లో సమయపాలన మెరుగుపడుతుందని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా తిరుపతికి వెళ్లే యాత్రికులు, ప్రయాణికులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, సరుకు రవాణా కూడా వేగవంతమవుతుందని ఆయన అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. రాష్ట్ర మౌలిక సదుపాయాల బలోపేతానికి కేంద్రం నిరంతరం మద్దతు ఇస్తోందని కొనియాడారు. "దేశవ్యాప్తంగా రూ.10,021 కోట్ల విలువైన ఐదు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులతో భారతీయ రైల్వే నెట్‌వర్క్ రూపురేఖలు మారనున్నాయి. దీనిద్వారా దాదాపు 540 కిలోమీటర్ల కొత్త సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది" అని ఆయన తెలిపారు. అరక్కోణం-రేణిగుంట 3, 4వ లైన్ల నిర్మాణం వల్ల తిరుపతికి, రాయలసీమ ప్రాంతానికి కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దీనివల్ల రద్దీ తగ్గి పర్యాటకం, వాణిజ్యం, లాజిస్టిక్స్ రంగాలకు పెద్దపీట వేసినట్లు అవుతుందని, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తం 17 జిల్లాలు, 2,121 గ్రామాలు, దాదాపు 52 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. ప్రతి కొత్త ట్రాక్ ప్రజలను అవకాశాలతో, వ్యాపారాలను మార్కెట్లతో అనుసంధానం చేస్తుందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

# వినాయక మండపాల వద్ద విద్యుత్ భద్రత తప్పనిసరి





## నిర్లక్ష్యంతో ప్రాణ, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం : విద్యుత్ శాఖ హెచ్చరిక

**డోన్,నంది పత్రిక సెప్టెంబర్ 10** : వినాయక చవితి సందర్భంగా పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు నిర్వాహకులు, భక్తులు, ప్రజలు తప్పనిసరిగా విద్యుత్ భద్రతా నిబంధనలు పాటించాలని డోన్ విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. 11 కేవీ, ఎల్‌టీ విద్యుత్ లైన్ల కింద లేదా వాటికి అత్యంత సమీపంలో వినాయక మండపాలను ఏర్పాటు చేయరాదని తెలిపారు. మండపం ఏర్పాటు చేసే ముందు సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల ద్వారా విద్యుత్ లైన్ క్లియరెన్స్‌ను పరిశీలించుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, డిస్ట్రిబ్యూషన్ బాక్సులు, ఇతర విద్యుత్ పరికరాలకు అనధికారికంగా బ్యానర్లు, ఫ్లెక్సీలు, జెండాలు, అలంకరణ వస్తువులు కట్టరాదన్నారు. మండపాల విద్యుత్ అవసరాల కోసం నాణ్యమైన, ఐఎస్ఐ లేదా సంబంధిత ప్రమాణాలకు అనుగుణమైన కేబుల్స్, ప్లగ్స్, సాకెట్లు, స్విచ్‌లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. తాత్కాలిక వైరింగ్‌లో వైర్లను మెలికలు పెట్టి లేదా కేవలం టేపుతో కలిపే పద్ధతిని పూర్తిగా నివారించాలని చెప్పారు. ప్రజలు నడిచే మార్గాల్లో కేబుల్స్‌ను నేలపై వదిలేయకుండా తగిన మెకానికల్ ప్రొటెక్షన్‌తో ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండపానికి ప్రత్యేక మెయిన్ డిస్ట్రిబ్యూషన్ బోర్డు ఏర్పాటు చేసి, సరైన సామర్థ్యం కలిగిన ఎంసీబీ, ఆర్‌సీసీబీ అమర్చాలని అధికారులు సూచించారు. లైట్లు, ఫ్యాన్లు, సౌండ్ సిస్టమ్, ఇతర విద్యుత్ పరికరాలను ఒకే సాకెట్ లేదా ఎక్స్‌టెన్షన్ బోర్డుకు అధికంగా అనుసంధానించి ఓవర్‌లోడింగ్ చేయరాదన్నారు. లైటింగ్, సౌండ్ సిస్టమ్ తదితర లోడ్లను వీలైనంత వరకు ప్రత్యేక సర్క్యూట్ల ద్వారా తగిన రక్షణ పరికరాలతో ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్ పరికరాలు, జాయింట్లపై నీరు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తడిచిన చేతులతో స్విచ్‌లు, ప్లగ్‌లు, విద్యుత్ పరికరాలను తాకరాదని హెచ్చరించారు. దెబ్బతిన్న, ఇన్సులేషన్ ఊడిపోయిన లేదా లూజ్‌గా ఉన్న వైర్లు, కేబుల్స్‌ను ఉపయోగించరాదన్నారు. మండపాల అలంకరణకు ఉపయోగించే వస్త్రాలు, కాగితం, థర్మాకోల్, ప్లాస్టిక్ వంటి మండే పదార్థాలకు లైట్లు, విద్యుత్ వైరింగ్ తగలకుండా తగిన దూరం పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేసేందుకు మెయిన్ స్విచ్, ఐసోలేటర్ ఎక్కడ ఉన్నాయో మండప నిర్వాహకులు, వాలంటీర్లకు ముందుగానే తెలియజేయాలన్నారు. ప్రతి మండపంలో అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు, స్తంభాలు, విద్యుత్ పరికరాలపై ఎలాంటి అనధికారికంగా ఎక్కడం లేదా అలంకరణలు ఏర్పాటు చేయడం చేయరాదని అధికారులు స్పష్టం చేశారు. విద్యుత్ ప్రమాదం సంభవించినప్పుడు ముందుగా మెయిన్ విద్యుత్ సరఫరాను నిలిపివేసి, వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. మండపాల్లో చేపట్టే అన్ని తాత్కాలిక విద్యుత్ ఏర్పాట్లను అర్హత కలిగిన ఎలక్ట్రికల్ సిబ్బందితో మాత్రమే చేయించాలని, విద్యుత్ భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులు కోరారు. "విద్యుత్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొంటూ, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టం, ఆస్తినష్టానికి దారితీసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రమాదరహితంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు విద్యుత్ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. డోన్ విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర, రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగేశ్వరరెడ్డి ఈ మేరకు ప్రకటనలో తెలిపారు.

# డోన్‌పట్టణం లో 72 పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా విడుదల



**డోన్,నంది పత్రిక సెప్టెంబర్ 10:** డోన్ మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 36 వార్డులకు 72 పోలింగ్ స్టేషన్లతో రూపొందించిన డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ కసిరెడ్డి నరేష్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది ప్రచురించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డుకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల వివరాలను ముసాయిదా జాబితాలో పొందుపరిచినట్లు అధికారులు తెలిపారు. ఈ జాబితాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు, సూచనలు లేదా సలహాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ మేరకు ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న సమావేశంలో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, సూచనలు, సందేహాలను తెలియజేయవచ్చని మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఆయన కోరారు.

# కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వినూత్న నిరసన.



**బేతంచెర్ల సెప్టెంబర్ 10( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఎదుట గురువారం కాంట్రాక్ట్ మెడికల్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం,శాంతియుత నిరసన కార్యక్రమాలు, మానవహారాలు,నల్ల మాస్కులు,బ్యాడ్జీలతోనే డ్యూటీ కొన సాగిస్తున్నారు. ఏపీ వైద్య కుటుంబ సంక్షేమ శాఖ,కాంట్రాక్ట్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ వారి డిమాండ్లను పరిశీలించేందుకు,ఆంధ్రప్రదేశ్ వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ అధ్యక్షతన,ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల జెఎసి డిమాండ్లను పరిశీలించి, 30 రోజుల్లోగా తప్పని సరిగా తమ సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని కమిటీని కోరడమైనది. రానున్న 30 రోజులు శాంతి యుతంగా వైద్య సేవలకు ఆటంకం కలుగకుండా, కేవలం ఆన్లైన్ సేవలు నిలిపి,నిరసనలు తెలపాలని జె ఏ సి నిర్ణయించినది. తదుపరి విధులను పూర్తిగా బహిష్కరించాలని నిర్ణయించారు.గురువారం కాంట్రాక్టు ఉద్యోగులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆర్ఎస్ రంగాపురం వద్ద నల్లమాస్కులు ధరించి,కళ్ళకు గంతలు కట్టుకుని,మోకాళ్ళ మీద కూర్చుని ముఖ్య మంత్రికి పోస్ట్ కార్డు ద్వారా,విన్నపాలు తెలియ జేస్తూ,వివిధ రకాలుగా వారి నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోస్టాఫ్ నర్స్ అనూరాధ, ఫార్మాసిస్ట్ ఇక్బాల్ హుసేన్, ల్యాబ్ టెక్నీషియాన్ సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ప్రకాశం పార్కును అభివృద్ధి చేయండి.

### కమిషనర్ ఎం.జయకృష్ణ.



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక** వాకర్స్, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేలా ప్రకాశం పార్కును అభివృద్ధి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. తిరుమల బైపాస్ రోడ్డులో ఉన్న ప్రకాశం పార్క్‌ను కమిషనర్ ఎం.జయకృష్ణ గురువారం పరిశీలించారు. పార్క్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్క్‌లో త్రాగునీటి సదుపాయం కల్పించాలని, కూర్చోవడానికి బెంచీలు తక్కువగా ఉన్నందున మరిన్ని ఏర్పాటు చేయాలని వాకర్స్ కోరారు. అలాగే యోగా చేసుకునేందుకు ప్రత్యేక సదుపాయం కల్పించాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పార్క్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు కమిషనర్ సూచించారు. పార్క్ ముందు వాహనాలను ఇష్టానుసారంగా నిలుపుతున్నారని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలియజేయగా, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డీఈ రమణ, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సిబ్బంది ఉన్నారు.



# షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో కవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ జయంతి వేడుకలు



**కడప నంది పత్రిక ప్రతినిధి ప్రతినిధి సెప్టెంబర్ 10** ఖాజీపేట-వైఎస్ఆర్ కడప జిల్లా- సూక్ష్మ నిర్మాణాల కళాకారులు, కవి షేక్ హాజీ గౌస్ గారి ఆధ్వర్యంలో, విశ్వనాథ సత్యనారాయణ గారు 10 సెప్టెంబర్ 1895 నందమూరు, కృష్ణ జిల్లాలో జన్మించారు. తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రభావశీలమైన మహాకవుల్లో ఒకరు. ఆయనను అభిమానులు "కవి సామ్రాట్"అని గౌరవంగా పిలుస్తారు. కవిత్వం, నవల, కథ, నాటకం, వ్యాసం, విమర్శ వంటి అనేక ప్రక్రియల్లో ఆయన విస్తృతంగా రచనలు చేశారు. భారతీయ సాంస్కృతి, పురాణాలు, ధర్మం, చరిత్ర, మానవ స్వభావం వంటి అంశాలను తన రచనల్లో లోతుగా ప్రతిబింబించారు. 1970లో ఆయన రచించిన 'రామాయణ కల్పవృక్షము 'కు భారతదేశ అత్యున్నత సాహిత్య పురస్కారమైన జ్ఞానపీఠం లభించింది. తెలుగు సాహిత్యంలో పురస్కారం పొందిన తొలి రచయిత ఆయనే. 'వెయ్యి పడగలు'ఆయన అత్యంత ప్రసిద్ధి నవలల్లో ఒకటి. ఒక సమాజం కాలనుగుణంగా ఎదుర్కొనే సాంస్కృతిక, సామాజిక మార్పులను ఇందులో విశ్లేషించారు.'రామాయణ కల్పవృక్షము' లో వాల్మీకి రామాయణాన్ని తనదైన జీవిత దృష్టితో పున సృష్టించారు. ఇది ఆయన సాహిత్య ప్రతిభకు గొప్ప నిదర్శనం. ఇతర ముఖ్య రచనల్లో "ఏకవీర" "చెలియలికట్ట" "బద్దన్న సేనాని" "కిన్నెరసాని పాటలు"వంటి రచనలు ఉన్నాయి. ఆయన సాహిత్య ప్రత్యేకత విశ్వనాథ వారి రచనల్లో సాంప్రదాయం, భారతీయ తాత్విక ఆలోచన, పురాణ ప్రతీకలు, తెలుగు భాష వైభవం ప్రధానంగా కనిపిస్తాయి. ప్రదప్రయోగం, చంద్రస్సు, అలంకారాలు, సాంస్కృత ప్రభావం ఆయన రచనలకు ప్రత్యేకమైన గంభీరతను ఇచ్చాయి. అందుకే తెలుగు సాహిత్యంలో ఆయనకు ఒక ప్రత్యేక స్థానం ఏర్పడింది. ఈరోజు కవి, నవల, రచయిత, విమర్శకుడు, పండితుడు, కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి 131 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినాము. ఈ కార్యక్రమంలో రచయిత షేక్ ఇంతియాజుద్దీన్, నాగయ్య, ఈ మొహమ్మద్ హుస్సేన్, రమణ, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కడప నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" నాటక ప్రదర్శన

**కడప సెప్టెంబర్ 10:** జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు గురువారం ఉదయం ప్రభుత్వ జూనియర్ కాలేజ్, కడప నందు "పోలీస్ కళా-జాగృతి బృందం" ఇన్‌చార్జ్ జి.నరసరామ్ నేతృత్వంలోని బృంద సభ్యులచే 'ఓయువతా... మేలుకో" నాటిక, పాటలప్రదర్శన ద్వారా "మాధకద్రవ్యాల"పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.డ్రగ్స్ కు అలవాటుపడటం వలన విద్య, ఆరోగ్యం, కుటుంబజీవితం, వ్యక్తిగత భవిష్యత్తుతో పాటు సమాజంపై పడే ప్రతికూల ప్రభావాలను ప్రదర్శన ద్వారా తెలియజేశారు.ఈసందర్భంగా నార్కోటిక్ సిఐ గోవిందరెడ్డి మాట్లాడుతూ ఈనాటి సమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై యువతలో చైతన్యం కల్పించడంతో పాటు, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముకలాంటి వారని, మత్తుపదార్థాలకు ఆకర్షితులు కాకుండా, లక్ష్యసాధనపై దృష్టి సారించాలని సూచించారు.చిన్నచౌక్ యస్.ఐ హరిప్రసాద్ మాట్లాడుతూ మత్తుపదార్థాలను వినియోగించడం, విక్రయించడం, రవాణా చేయడం లేదా వాటికి ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, అలాంటి నేరాలకు పాల్పడేవారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తుపదార్థాలు అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని సూచించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మీతల్లిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని క్రమశిక్షణతో విద్యను అభ్యశిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈగల్ టీమ్ గురుశేఖర్ విద్యార్థులచే "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు-జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం-భవిష్యత్తును కాపాడుకుందాం" అని నినాదాలు చేయించారు.

**"పోలీసు కళా-జాగృతి బృందం" ప్రదర్శన విద్యార్థులను అలరించింది.** ఈకార్యక్రమంలో కాలేజ్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, కడప ఫ్యాక్షన్ జోన్ యస్.ఐ సుబ్రహ్మణ్యం మరియు కళాబృందం సభ్యులు సుశీల, మేషక్, ఉదయ్, శ్రీరామ్, మధు, కరుణాకర్ పాల్గొన్నారు.




# కడప రైల్వే స్టేషన్‌లో విషాదం

**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 10** కడప నగరంలోని రైల్వే స్టేషన్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. రైల్వే పట్టాలు దాటుతున్న సమయంలో గుండప్ప అనే వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందినట్లు సమాచారం. మృతుడు కర్నూలు జిల్లా పాపిలి మండలం పి.ఆర్.పల్లి ఎస్సీ కాలనీకి చెందిన గుండప్పగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.



# ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిస్టియన్ జేఏసీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ :10** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నందు గురువారం క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండపేటకు చెందిన సహోదరి సంగీత పాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని మానవ సేవే మాధవ సేవ అనే ఉద్దేశంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి బంధువులకు, వైద్య సిబ్బందికి దాదాపు 200 మందికి పైగా అన్నదానం చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా చేసుకోవడం కంటే, పేదలకు, రోగులకు అన్నదానం చేయడం వల్ల ఎంతో సంతృప్తి లభిస్తుందని అన్నారు. సహోదరి సంగీత పాల్ ఎల్లప్పుడూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుంటారని కొనియాడారు. ఆమెకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షుడు ఆదాం, ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు సుధాకర్, ప్రశాంత్ రాజు, తదితర క్రైస్తవ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# త్రిపురవరం గ్రామంలో ఘనంగా 23వ వినాయక చవితి వేడుకలు

**కడప నంది పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 10** ఖాజీపేట మండలం త్రిపురవరం గ్రామంలో త్రిపురవరం గణేష్ యూత్ ఆధ్వర్యంలో 23వ వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 14న ఉదయం 9 గంటలకు వినాయకుడి ప్రతిష్ఠ, విశేష పూజలు, మహానైవేద్యం, మహా మంగళహారతి, తీర్థప్రసాదం, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా ఎద్దుల పందేలు నిర్వహించనున్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.40,000, రెండో బహుమతి రూ.30,000, మూడో బహుమతి రూ.20,000, నాలుగో బహుమతి రూ.10,000, ఐదో బహుమతి రూ.5,000, ఆరో బహుమతి రూ.3,000 అందించనున్నారు. పోటీలో పాల్గొనే వారికి కన్సొలేషన్ బహుమతిగా రూ.2,000 అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వినాయక చవితి వేడుకలు, ఎద్దుల పందేల్లో గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు

# నంద్యాల,కర్నూలు రైల్వే గేట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి





**తక్షణమే అండర్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**నక్కీ శ్రీకాంత్, సీపీఎం పట్టణ కార్యదర్శి**

**పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలి**

**రైల్వే గేట్ల సమస్య పరిష్కారం కోసం కదులుదాం రండిసాధిద్దాం రండి !! ప్రజలతో సీపీఎం ప్రచార జాత సంతకాల సేకరణ !!**

**డోన్ నంది పత్రిక సెప్టెంబర్ 10** పట్టణంలోని నంద్యాలకర్నూలు రైల్వే గేట్ల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు తక్షణమే అండర్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు.గురువారం డోన్ పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సీపీఎం మండల కార్యదర్శి రామాంజనేయులు ప్రారంభించారు. అనంతరం ప్రజలను చైతన్యపరిచేందుకు ఏర్పాటు చేసిన ప్రచార జాతను సీపీఎం పట్టణ కమిటీ సభ్యురాలు షేమిమ్ బేగం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీఎం పట్టణ, మండల కార్యదర్శులు నక్కీ శ్రీకాంత్, రామాంజనేయులు, పట్టణ కమిటీ సభ్యులు చిన్న రహిమాన్, శివరాం, షేమిమ్ బేగం, శ్రీనివాసులు, నక్కీ హరి మాట్లాడుతూ...డోన్ పట్టణం మొట్టమొదటిగా పురుడు పోసుకున్న ప్రాంతాల్లో పాతపేట కాలనీ ఒకటని, ఈ ప్రాంతం అనేక వ్యాపారాలకు ప్రసిద్ధిగాంచిందని అన్నారు. ఆనాటి గ్రామపంచాయతీ నుంచి నేటి మున్సిపాలిటీ వరకు పరిపాలనా వ్యవస్థలో ఈ ప్రాంతానికి ప్రత్యేక స్థానం ఉండేదన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించే ప్రభుత్వ వైద్యశాల కూడా ఇక్కడే ఉండేదని తెలిపారు.అయితే పాతపేట కాలనీకి ఇరువైపులా ఉన్న నంద్యాలకర్నూలు రైల్వే గేట్ల సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రమాదాలకు గురైనవారు, అత్యవసర వైద్య సేవలు అవసరమైనవారు, ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్లే గర్భిణులు, పట్టణంగ్రామాల్లో జరిగిన వివిధ ఘటనల్లో గాయపడినవారు ఆసుపత్రికి చేరుకునే సమయంలో రైల్వే గేట్లు మూసివేయబడటంతో అనేక సందర్భాల్లో ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడాలని, నంద్యాలకర్నూలు రైల్వే గేట్ల సమస్యను పరిష్కరించాలని సీపీఎం పార్టీ, ప్రజా సంఘాలు అనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించాయని తెలిపారు. ఆ పోరాటాల ఫలితంగా పాతపేట ప్రాంతంలో ఉన్న మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాలను నూతన ప్రాంతాలకు తరలించినప్పటికీ, రైల్వే గేట్ల సమస్య మాత్రం పరిష్కారం కాలేదన్నారు. కార్యాలయాలు, ఆసుపత్రి తరలింపుతో ప్రజల సమస్య తగ్గకపోగా మరింత పెరిగిందని విమర్శించారు. నంద్యాల కర్నూలు రైల్వే గేట్ల సమస్య కారణంగా పాతపేట ప్రాంతంలోని వ్యాపార సముదాయాలు క్రమంగా సన్నగిల్లాయని, ఇక్కడి వ్యాపారుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడిందని అన్నారు.రైల్వే గేట్ల సమస్య కారణంగా డోన్ పట్టణం రెండు ప్రాంతాలుగా విడిపోయిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కొండపేట, చిగురుమానుపేట, పాతపేట ప్రాంతాల ప్రజలు వ్యాపారాలు చేసుకోవడానికి, అద్దె ఇళ్ల కోసం ఈ ప్రాంతాలకు రావడానికి కూడా వెనుకాడుతున్నారని అన్నారు.ఈ రెండు రైల్వే గేట్ల సమస్య కారణంగా పట్టణ ప్రజలు నేటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా ఉన్న హిందూ, ముస్లిం, క్రైస్తవ ప్రజలు తమ కుటుంబ సభ్యులు మరణించినప్పుడు అంత్యక్రియల కోసం స్మశాన వాటికలకు వెళ్లే సమయంలో కూడా రైల్వే గేట్లు మూసివేయబడటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.డోన్ పట్టణం పూల వ్యాపారానికి కేంద్ర బిందువుగా ఉందని, పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన దాదాపు 3 వేల మందికి పైగా ప్రజలు పూల వ్యాపారం కోసం మార్కాపురం, గిద్దలూరు, గద్వాల, బళ్లారి, మహబూబ్‌నగర్, రాయచూర్ తదితర ప్రాంతాలకు వెళ్లి వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు.రైల్వే గేట్ల సమస్య కారణంగా పూల కొనుగోలు కేంద్రాలకు వెళ్లే సమయంలో కూడా వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పాతపేట కాలనీలో పూర్వం నుంచి ప్రసిద్ధిగాంచిన అమ్మవారి శాల, మాలిక్ బాబా గుడి, శ్రీరాముల దేవాలయాలు ఉన్నాయని, వీటికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని స్థానిక ప్రజల విశ్వాసమని తెలిపారు.అలాగే కుల, మతాలకు అతీతంగా జరుపుకునే పీర్ల పండుగకు కూడా ప్రత్యేకమైన సంప్రదాయం ఉందన్నారు. పట్టణంలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసే పీర్లు రెండు రైల్వే గేట్ల మధ్యలో ఉన్న దస్తగిరి స్వామి దర్గా వద్దకు చేరుకుని, అక్కడి నుంచి కలిసి వెళ్లే ఆనవాయితీ పూర్వం నుంచి కొనసాగుతోందని తెలిపారు. కానీ రైల్వే గేట్ల సమస్య కారణంగా భక్తులు, ప్రజలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వెళ్లే సమయంలో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.సీపీఎం పార్టీ, ప్రజా సంఘాలు, వామపక్ష ప్రజా ఉద్యమాలు అనేక సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వ హయాంలో అండర్‌వే బ్రిడ్జి నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ మరియు దక్షిణ మధ్య రైల్వే భాగస్వామ్యంతో రూ.12 కోట్ల నిధులు కేటాయించారనితెలిపారు.01-07-2023న అండర్‌వే బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ, ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. శంకుస్థాపన చేసిన శిలాఫలకం సైతం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ప్రజల ఓట్లతో ముఖ్యమంత్రులుగా, ఉప ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, రాష్ట్ర మంత్రులుగా పదవులు అనుభవించిన, అనుభవిస్తున్న ప్రజాప్రతినిధులు ప్రతి ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నారని, కానీ డోన్ ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రైల్వే గేట్ల సమస్య మాత్రం ఇప్పటికీ పరిష్కారం కాలేదని విమర్శించారు. పార్టీలకు అతీతంగా ప్రజలు ఐక్యంగా నిలబడాలి కులం, మతం, పార్టీ, ప్రాంతం అనే తేడాలు లేకుండా డోన్ పట్టణ ప్రజలందరూ రైల్వే గేట్ల సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఐక్యంగా నిలబడాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అండర్‌వే బ్రిడ్జి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి దశలవారీ పోరాటాలు నిర్వహించి, పాలక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాణిక్యం శెట్టి, అశోక్, బి.బి. షబానా, సూర్య, పద్మావతి, హుస్సేన్ భాష, గిరిధర్, మదన గోపాల్, మహేష్, సిరిన్, మాధవి, ముంతాజ్ బేగం తదితరులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి

**- నీటిముంపు నిరుద్యోగుల సంఘర్షణ సమితి**

**కొత్తపల్లి - నంది పత్రిక :** శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగులకు న్యాయం జరగడం కోసం చేపట్టే నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని నీటిముంపు నిరుద్యోగుల సంఘర్షణ సమితి అధ్యక్షుడు జయన్న, గౌరవ అధ్యక్షుడు గుంపుల వెంకటేశ్వర్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నందికొట్కూరు పట్టణంలో శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగులు 169 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని తెలిపారు. దీంతో నీటిముంపు నిరుద్యోగుల న్యాయం జరగడం కోసం శుక్రవారం రోజున నందికొట్కూరు పట్టణంలోని ఎన్‌ఓ భవనం నుంచి పటేల్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నిరసన ర్యాలీకి నీటిముంపు బాధితులు, కేసీ రైతులు, నీటి ముంపు భూములకు పరిహారం చెక్కులు రాని రైతులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిదులు అందరూ పాల్గొని విజయవంతం చేసి నీటిముంపు బాధితుల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు

## ఆశీర్వదించిన టిడిపి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి కడప ఎమ్మెల్యే మాధవి..



**నంది ప్రతినిధి, కడప జిల్లా.** కడప రవీంద్ర నగర్ లోని యు. ఎస్ మహల్ ఫంక్షన్ హాల్ లో లక్కిరెడ్డిపల్లికి చెందిన షేక్ రసూల్ సాహెబ్ వారి కుమారుడు షేక్ రహమత్ పీర్ మరియు కడప లభికోటి చెందిన షేక్ షఫీ పుల్ల వారి కుమార్తె నూరు ఈ అయాన్ ల నికా వేడుక జరిగింది. ఈ వేడుకకు తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ విప్ కడప శాసనసభ్యురాలు రెడ్డప్ప మాధవి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సాగాలని ఆకాంక్షిస్తూ ఇరు కుటుంబాల సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు

## రాష్ట్ర ప్రభుత్వ కడప ఎమ్మెల్యే మాధవి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి..



**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 10 కడప జిల్లా** రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి వారి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ శివారెడ్డి ఆధ్వర్యంలో రామరాజు పల్లె 48వ డివిజన్ సచివాలయము నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కు అర్హులైన ప్రతి ప్రతి ఒక్కరికి దగ్గరుండి అప్లికేషన్ ఆన్లైన్ చేస్తున్నాము పెన్షన్లు అర్హులైనటువంటి వారు కావలసిన ధ్రువపత్రాలు సిద్ధం చేసుకుని సచివాలయంలో దరఖాస్తు చేసుకోగలరని చెప్పడం జరిగింది

## కోడుమూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కోడుమూరు వైఎస్ఆర్సిపి నాయకులు వై మద్దిలేటి



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కోడుమూరు లోని మధు మన్విక్ కళ్యాణమండపం లో పెద్దలు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సారథ్యంలో వైయస్సార్సీపి పార్టీ శ్రేణులతో స్థానిక సంస్థల ఎన్నికల గురించి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వై. మద్దిలేటి కోడుమూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని , సూపర్ సిక్స్ హామీలు అమలుపై ప్రజల్లో చైతన్యం తేవాలని, రైతులు నిరుద్యోగులు ధర పెరుగుదల తదితర సమస్యలపై మనమందరం కలిసి పోరాటం చేయాలని గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, నాయకులు అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పారిశుద్ధ్య నిర్వహణలో మరో మైలురాయి

**ఇంటింటి చెత్త సేకరణను మరింత వేగవంతం చేసేందుకు జీటీఎస్ తరహాలో కేంద్రాలు**

**డంప్‌యార్డుకు వెళ్లే సమయం తగ్గించి ఇంటింటి సేకరణకు అధిక సమయం**

**100 శాతం ఇంటింటి చెత్త సేకరణే లక్ష్యం**

**చిన్న విగ్రహాల నిమజ్జనానికి వినాయక ఘాట్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచి, 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యాన్ని సమర్థవంతంగా సాధించేందుకు మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలు చెత్తను తరలించేందుకు ప్రతిసారీ గార్గేయపురం డంప్‌యార్డుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జీటీఎస్ తరహాలో రెండు చెత్త బదిలీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గురువారం విశాల్ మార్ట్ వెనుక ఈ-ఆటోల చార్జింగ్ కేంద్రం వద్ద, జొహరాపురం రోడ్డులోని జీటీఎస్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఇంటింటి చెత్త సేకరణ వాహనాలు సేకరించిన చెత్తను తరలించేందుకు గార్గేయపురం డంప్‌యార్డుకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. దీంతో వాహనాలు డంప్‌యార్డుకు వెళ్లి తిరిగి రావడానికి ఎక్కువ సమయం పట్టడంతో పాటు, ఆ సమయాన్ని ఇంటింటి చెత్త సేకరణకు పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశం లేకపోయేదన్నారు.

ఈ సమస్యకు పరిష్కారంగా జీటీఎస్ తరహాలో రెండు చెత్త బదిలీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెంకటరమణ కాలనీలోని విశాల్ మార్ట్ వెనుక ఈ-ఆటోల చార్జింగ్ కేంద్రం వద్ద ఒకటి, జొహరాపురం రోడ్డులోని జీటీఎస్ వద్ద మరో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కేంద్రాల్లో చెత్తను సులభంగా పెద్ద కంపాక్టర్ వాహనాల్లోకి బదిలీ చేసేందుకు ప్రత్యేక ర్యాంపులను నిర్మించినట్లు చెప్పారు. మొత్తం 3 కంపాక్టర్లు ఇక్కడ చెత్త తరలింపు చేస్తుంటాయన్నారు.ఇకపై ఇంటింటి చెత్త సేకరణ వాహనాలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో చెత్తను సేకరించిన అనంతరం సమీపంలోని బదిలీ కేంద్రానికి చేరుకుని, అక్కడ ఏర్పాటు చేసిన పెద్ద కంపాక్టర్ వాహనాల్లోకి చెత్తను బదిలీ చేస్తాయని కమిషనర్ తెలిపారు. అనంతరం కంపాక్టర్ వాహనాలు చెత్తను నేరుగా గార్గేయపురం డంప్‌యార్డుకు తరలిస్తాయని చెప్పారు. ఈ విధానం ద్వారా చెత్త సేకరణ వాహనాలు గార్గేయపురం డంప్‌యార్డుకు వెళ్లి తిరిగి రావడానికి పట్టే సమయం తగ్గుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఆదా అయ్యే సమయాన్ని పూర్తిగా ఇంటింటి చెత్త సేకరణకు వినియోగించుకోవడం ద్వారా వాహనాలు ఎక్కువ సమయం ప్రజల మధ్య ఉండి మరిన్ని ఇళ్ల నుంచి చెత్తను సేకరించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. తద్వారా 100 శాతం ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యాన్ని మరింత సమర్థవంతంగా సాధించేందుకు ఈ విధానం దోహదపడుతుందని చెప్పారు.అంతకుముందు వినాయక ఘాట్‌ను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. నగర ప్రజలు ఇళ్లలో ప్రతిష్ఠించే చిన్న మట్టి విగ్రహాల నిమజ్జనానికి ఘాట్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన సమయానికి వర్షాలు కురిస్తే, వర్షపు నీరు నిల్వ ఉండేలా నిర్మిస్తున్న అడ్డుకట్టను పరిశీలించారు. అడ్డుకట్ట నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తూ, వర్షాలు కురిసి తగినంత నీరు అందుబాటులోకి వస్తే చిన్న విగ్రహాల నిమజ్జనానికి వినాయక ఘాట్‌ను వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లలో ఉత్పత్తయ్యే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నగరపాలక సంస్థ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణలో నగరపాలక సంస్థ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించి పరిశుభ్రమైన కర్నూలు సాధనకు తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ గిరిరాజ్, డీఈఈలు నరేష్, పవన్ కుమార్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, జిలానీ, ఫరూక్, శివశంకర్, మునిస్వామి, వెహికల్ ఇంచార్జ్ కురుబ మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

పంచాయతీల సొంత వనరుల ద్వారా వచ్చే ఆదాయం, ప్రభుత్వ ట్రెజరీలో కాకుండా బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకునేలా చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 70 లోని సబ్ సెక్షన్ 3ను సవరించేలా మంత్రి సీతక్క ప్రవేశపెట్టిన బిల్లుపై చర్చ జరిపి ఆమోదించింది. ప్రస్తుతం గ్రామ పంచాయతీలు తమ సొంత ఆదాయ వనరుల ద్వారా సమకూర్చుకునే నిధులను ప్రభుత్వ ట్రెజరీ ఖాతాలో జమ చేయాల్సి వస్తోంది. ఆ తర్వాత గ్రామ అవసరాలకు ఆ నిధులను వినియోగించుకోవాలంటే ట్రెజరీ ద్వారా నిధులను నిర్దిష్టమైన ప్రక్రియ ద్వారా డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. అనుమతులు, అవసరమైన పత్రాల వల్ల కొన్నిసార్లు నిధుల వినియోగంలో ఆలస్యం జరుగుతోంది. కేంద్ర, రాష్ట్ర ఫైనాన్సు కమిషన్ నిధులను బ్యాంకు ఖతాల్లో జమ అయినట్లుగానే జీపీ సొంత ఆదాయం కూడా బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా చట్టాన్ని సవరిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. గ్రామపంచాయతీల కోసం ప్రతీ నెల ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని సీతక్క తెలిపారు. ఎన్నికలు జరగకపోవడంతో నిలిచి పోయిన కేంద్ర నిధుల్లో ఇంకా రూ.619 కోట్లు రావాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీజీజీ రాంజీ పథకం వల్ల 2 వేల కోట్ల అదనపు భారం పడుతున్నప్పటికీ ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలను నిర్మిస్తున్నామని తెలిపారు. హ్యామ్ విధానంలో వేల కిలోమీటర్ల గ్రామీణ రోడ్లను నిర్మిస్తున్నామని సీతక్క తెలిపారు.పంచాయతీ రాజ్ చట్ట సవరణపై మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. రెండేళ్లుగా 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయన్న మంత్రి సీతక్క ఎన్నికల తర్వాత పెండింగ్ నిధులు ఇప్పుడిప్పుడే విడుదల అవుతున్నాయని తెలిపారు.

# హజ్ యాత్రికులకు వైద్య పరీక్షల కోసం ఏర్పాట్లు

**డిఎంహెచ్ఓలు,హజ్ సొసైటీల సమన్వయం తో జిల్లాల వారిగా వైద్య పరీక్షలులి శారీరక దృఢత్వ పత్రాలను గడువులోగా పొందాలి మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



**అమరావతి,సెప్టెంబరు 10. నంది పత్రిక**:పవిత్ర హజ్ యాత్ర-2027(1448-హెచ్)కు దరఖాస్తు చేసుకొని ఎంపికైన హాజీలకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య, శారీరక దృఢత్వ ధ్రువీకరణ పత్రాలను జారీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా జారీచేసిన సర్క్యులర్ ప్రకారం తప్పనిసరిగా నిర్దేశిత వైద్య పరీక్షలు చేయించుకుని శారీరక దృఢత్వ ధ్రువీకరణ పత్రాలను పొందాల్సి ఉందని గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఏర్పాట్లకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు (డిఎంహెచ్వోలు) ఆదేశాలను రాష్ట్ర హజ్ కమిటీ జారీ చేయడం కూడా జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఎంపికైన హజ్ యాత్రికులకు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు/ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.అధీకృత ప్రభుత్వ అల్లోపతిక్ వైద్య అధికారులు నిర్దేశిత వైద్య పరీక్షలు నిర్వహించి, హజ్ కమిటీ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నమూనాలో వైద్య పరీక్షలు, శారీరక దృఢత్వ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారని మంత్రి ఫరూక్ వెల్లడించారు.లి

**యాత్రికులు గమనించాల్సిన ముఖ్య అంశాలు**

హజ్ యాత్రికులు ముఖ్యంగా కొన్ని ముఖ్య అంశాలను తప్పనిసరిగా గమనించాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

1.నిర్దేశిత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం/ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

2.నిర్దేశిత నమూనాలో వైద్య పరీక్షలు& శారీరక దృఢత్వ ధ్రువీకరణను పొందాలి.

3.వైద్య పరీక్షల నివేదికలు, అసలైన శారీరక దృఢత్వ ధ్రువీకరణ పత్రాలను భద్రంగా ఉంచుకోవాలి. ఇవి తదుపరి దశలో జరిగే వైద్య పరీక్షలు, టీకాల సమయంలో అవసరం అవుతాయి.

4.అవసరమైన పత్రాలను హజ్ కమిటీ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో ఈ నెల 15 వ తేది లోపు అప్‌లోడ్ చేయడం లేదా రాష్ట్ర/జిల్లా హజ్ కమిటీ కార్యాలయాలకు సమర్పించడం చేయాలి.

**జిల్లాల వారీగా వైద్య పరీక్షలకు ఆదేశం** రాష్ట్రంలోని అన్ని జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆయా జిల్లాల హజ్ సొసైటీల ప్రతినిధులు సమన్వయంతో వైద్య పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అవ్వాలని మైనారిటీ,న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు.హజ్-2027కు తాత్కాలికంగా ఎంపికైన రాష్ట్రం లోని యాత్రికులందరూ నిర్దేశిత గడువులోగా వైద్య పరీక్షలు పూర్తి చేసుకుని, శారీరక దృఢత్వ ధ్రువీకరణ పత్రాలను పొందాలని మంత్రి ఫరూక్ యాత్రికులకు విజ్ఞప్తి చేశారు.

## మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-1 ఉచిత శిక్షణ దరఖాస్తుకు గడువు పెంపు

**15వ తేదీ వరకు గడువు పెంచిన ప్రభుత్వంలి**

**మైనారిటీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు**



**అమరావతి,సెప్టెంబరు 10. నంది పత్రిక:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్-2026ను అనుసరించి గ్రూప్-× పరీక్షలకు పోటీపడే మైనారిటీ అభ్యర్థులను ఉచిత శిక్షణకు ఎంపిక కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష కు దరఖాస్తు గడువును పెంచినట్లు మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలోని సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం ) ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందేనని మంత్రి గుర్తు చేశారు.అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు గ్రూప్-1 సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు మొదట ఈనెల 10వ తేదీ వరకు గడువు నిర్దేశించడం జరిగిందన్నారు.దరఖాస్తు సమర్పణ గడువును 15 వ తేదీ వరకు పొడిగించామని మంత్రి తెలిపారు.ఇప్పటివరకు దరఖాస్తు చేయని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఈ అదనపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పొడిగించిన గడువు లోపు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఏపీపీఎస్సీ గ్రూప్-1 సివిల్ పరీక్షకు హాజరుకావాలనుకునే మైనారిటీ అభ్యర్థులకు శ్రేష్ఠమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సహకారాన్ని అందించడమే ఉచిత శిక్షణా కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.మరిన్ని వివరాల కోసం సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం),మైనారిటీ సంక్షేమ శాఖ, 08645-297535 / 7386789966. సంప్రదించాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కోరారు.

# కోడుమూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి..సిపియం



**కర్నూల్ సిటీ నంది పత్రిక** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఆర్ మనోహర్ అధ్యక్షతన కోడుమూరు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజు మండల కమిటీ సభ్యులు గఫూర్మియా హాజరై మాట్లాడారు ధర్నానిదేశించి వారు మాట్లాడుతూ ఎల్‌ఈ నో ప్రభావంతో మండలంలోని అన్ని గ్రామాల రైతులు పంటలు చేతికిరాక చాలా ఇబ్బందులు పడుతున్నారు పెట్టుబడుల కొరకు అప్పులు చేసి మరి సాగు చేశారు మండలంలో పత్తి పంట సుమారు 7వేల ఎకరాలు ఉల్లి 2750 ఎకరాలు కందులు 3500 ఎకరాలు ఇలా రకరకాల పంటలు వేశారు ఉల్లి పంట వేసి రెండు నెలలైనా చిన్న ఎల్లిపాయ పేడంత కూడా లేదు పత్తి పంట అడువెత్తున పెరిగింది చెట్టుకి మూడు నాలుగు కాయలు తప్ప అంతకుమించి లేవు ఈ మండలంలో వెంకటగిరి గ్రామంలో ప్రతి సంవత్సరం సుమారు 2000 ఎకరాలు ఉల్లి పంట పండించేవాళ్లు ఈసారి వర్షాభావ పరిస్థితుల వల్ల 1600 ఎకరాల వరకు ఉల్లినాటారు అయినా ప్రయోజనం లేకుండా పోయింది సుమారు గ్రామం మొత్తం మీద ఐదు కోట్ల వరకు పెట్టుబడి పెట్టారు ఇందులో కౌలు రైతులు ముందుగానే 20,000 వరకు కౌలు చెల్లించి ఎకరానికి 40 నుండి 50 వేల వరకు పెట్టుబడి పెట్టారు పెద్ద ఎత్తున రైతాంగం నష్టపోతా ఉంది ప్రకృతి నష్టం చేసిందని ప్రకృతి మీద నింద వేయడం కన్నా పాలక ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికగా సాగునీటి డ్యామ్ లు నిర్మించి ఉంటే ప్రకృతి కరుణించకపోయినా డ్యామ్ ల ద్వారా రైతాంగానికి నీరు అందించేవారు అధిక వర్షాలు వచ్చినప్పుడు తుంగభద్ర డ్యామ్ నుండి లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నాయి అదే కనుక తుంగభద్ర నదిపై మెలిగనూరు దగ్గర కర్ణాటక ఆంధ్ర మధ్యలో ఒక డ్యాము అలాగే గుండ్రేవుల దగ్గర ఒక డ్యామ్ నిర్మిస్తే 50 టియంసీల నీరు రెండు డ్యాంల ద్వారా నిలుపుకోవడానికి అవకాశాలు ఉన్నాయి అలాగే వేదవతి రిజర్వాయర్ పూర్తి చేస్తే ఈ మూడిటి ద్వారా కర్నూలు జిల్లాలో సాగునీరు త్రాగునీరు పుష్కలంగా అందించడానికి అవకాశం ఉంటుంది ప్రజలకు కూడా ఉపాధి దొరుకుతుంది వలసలు కూడా తగ్గుతాయి ప్రజానీకానికి చేతినిండా పని కడుపునిండా తిండి దొరుకుతుంది ఇలాంటి ముందస్తు చర్యలు తీసుకోక ఈరోజు ప్రకృతి పైన నింద వేయడం సరి అయింది కాదు ఇప్పటికైనా ప్రభుత్వాలు పునరాలోచించి వృధాగా పోయే నీటిని నిలబెట్టుకోగలిగితే కర్నూలు జిల్లా సస్యశ్యామలం అవుతుంది ఇప్పటికే మండలంలో అన్ని గ్రామాల్లో సాగునీటి విషయం పక్కన పెడితే త్రాగునీరు 15 రోజులకు ఒకసారి పది రోజులకు ఒకసారి వస్తున్నాయి అన్ని గ్రామాల్లో కూడా త్రాగునీటి సమస్య భయంకరంగా ఉన్నది గతంలో తిండి లేక చనిపోయారు ప్రజలు అనే సామెత ఉన్నది ఇప్పుడు నీరు లేక ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి కళ్ళు ఎదురుగా కనబడుతోంది. కాబట్టి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేల రూపాయలు ఇవ్వాలి పంట రుణాలు మాఫీ చేయాలి ఉపాధి పనులు కల్పించాలి పౌరసరఫరాల ద్వారా నిత్యవసర వస్తువులు బియ్యము కందిపప్పు నూనె వంటకు కావలసినటువంటి వస్తువులన్నీ తక్కువ ధరకు ప్రభుత్వం సరఫరా చేయాలి అన్ని రకాలుగా రైతాంగాన్ని ప్రజలను ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు అలాగే ఈనెల 7వ తేదీ నుండి కొత్త పెన్షన్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది చాలా సంతోషం ఇందులో రకరకాల షరతులు విధించడం అయినది ముఖ్యంగా చేనేత కార్మికుల పైన చాలా భయంకరమైనటువంటి షరతులు పెట్టారు చేనేత కార్మికునిగా గుర్తింపు కార్డు అతని పని చేస్తున్నాడా లేదా అనేది ముఖ్యం అలాంటిది రెండున్నర సంవత్సరాల జిఎస్టి బిల్లు కావాలనడం కూలి మగ్గం అయితే మాస్టర్ వీవర్ తో నేసిన చీరకు ఆన్లైన్లో చెల్లింపులు జరిగాయి అని ప్రూఫ్ తీసుకురమ్మనడం చాలా బాధాకరం కోడుమూరు పట్టణంలో చేనేత కార్మికులు చాలా పెద్ద ఎత్తున ఉన్నారు 50 సంవత్సరాల నుండి మగ్గాలు వేసి కళ్ళు కనపడక ఆరోగ్యం సహకరించక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం వీరిపై ఇలాంటిషరతులు విధించి అడిగిన పత్రాలన్నీ తీసుకురామని చెప్పడం చాలా బాధాకరం అతను కార్మికుడా కాదా అని ప్రభుత్వాధికారులు విచారణ చేసి అతనికి ఉన్నటువంటి గుర్తింపు కార్డు మగ్గాన్ని పరిశీలించి ఇతర షరతులు పెట్టకుండా చేనేత పెన్షన్లు మంజూరు చేయాలని అలాగే అన్ని రకాల పెన్షన్లు కూడా పేదలకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దారు నాగరాజు కి అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిపి వీరన్న.లక్ష్మన్న. కుమారస్వామి ప్యాలకుర్తి మద్దిలేటి. వెంకటగిరి నాయుడు. కల్లపరి పెద్దయ్య గంగాధర్ మునుస్వామి. నక్క గిడ్డయ్య. నాగరాజు. తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహారంతో శారీరక మానసిక ఆరోగ్యం

**- ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరమ్మ**



**కొత్తపల్లి - నంది పత్రిక:** పౌష్టికాహారం తీసుకోవడంతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరమ్మ అన్నారు. గురువారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారంతో గర్భవతులు, బాలింతలు, కిశోర బాల, బాలికలు రోగనిరోధక శక్తితో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లులతోపాటు పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, సరస్వతీ, మంజుల, లింగ పుల్లమ్మ, మహిళలు పాల్గొన్నారు.

## పెన్షన్ల గడువు తేదీని ఈ నెల చివరి వరకు పొడిగించాలి : సిపిఎం డిమాండ్




**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 10. (నంది పత్రిక ):**రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8 నుంచి 16వ తేదీ వరకు పెన్షన్ అప్లై చేసుకునేందుకు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు సామాజిక పెన్షన్ ధరలకు గడువు తేదీని విధించడం సరైనది కాదని అన్ని రకాల సర్టిఫికెట్లను సిద్ధం చేసుకోవాలంటే కనీసం వారం రోజులు పడుతుందని ప్రభుత్వం పునరాలోచించి పెన్షన్లను అప్లై చేసుకునేందుకు గడువు ఈ నెల చివరి వరకు పొడిగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం జిల్లా నాయకులు నరసింహా, లక్ష్మణ్ డిమాండ్ చేశారు.స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కు టైం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు కావస్తుందని అయితే పాత పెన్షన్లను నేటి వరకు లాక్కొచ్చి ఇప్పటినుంచి పెన్షన్ల కోసం అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సామాజిక పెంచెం దారులందరూ అప్లై చేసుకున్నందుకు ఈనెల 8 నుంచి 16వ తేదీ వరకు తక్కువ సమయం ఇవ్వడం ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదని ముఖ్యంగా పెన్షన్లకు కావాల్సిన సర్టిఫికెట్లను సంబంధిత కార్యాలయాలకు వెళ్లి తీసుకుని వచ్చేందుకే వారం సమయం పడుతుందని మళ్లీ వాళ్ళు అప్లై చేసుకోవాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొనటువంటి అవకాశం ఉందని ఈ తరుణంలో పెన్షన్దారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కనీసం ఈనెల చివరి వరకైనా చివరి తేదీని పెంచాలని అన్నారు అలా కాకుండా ఈ వారం రోజులే సమయం కేటాయించడం వలన చాలామంది అర్హులు అప్లై చేసుకోలేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రభుత్వం పైన కూడా తీవ్రమైన వ్యతిరేకత పెరిగే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిఎం చంద్రబాబు ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన అందులో లాభాపేక్ష లేకుండా ప్రజలకు మేలు చేయరని ఇప్పటికే ప్రజల్లో బలమైన అవగాహన ఉందని, ప్రస్తుత తరుణంలో మున్సిపల్ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని పింఛన్దారులను తమ వైపు తిప్పుకునేందుకు ప్రభుత్వం వారం రోజులు గడువు ఇచ్చిందని ఇప్పటికే ప్రజల్లో అనుమానం తలెత్తుతోందని, ఎలాంటి ఎన్నికలు లేకపోతే ప్రజల సంక్షేమాన్ని పట్టించుకునే పరిస్థితులలో చంద్రబాబు పాలన సాగుతుందని అందుకు ఉదాహరణ కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అర్థం అవుతుందని సూపర్ సిక్స్ పథకాలను అన్ని అమలు చేశామని చెప్తూనే అమలు చేయకుండా అన్నింటికి టోఖరా పెట్టి, ప్రజా వ్యతిరేక,దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో సాగుతుందని, ఆ అనుమానాలను నివృత్తి చేసే విధంగా ప్రభుత్వం లేనిపోని నిబంధనలను పెట్టి అర్హులైన పెన్షన్ దారులకు లబ్ధి చేకూర్చకుండా ఉండేందుకు కేవలం వారం రోజులు సమయం మాత్రమే ఇవ్వడం దుర్మార్గమని దీనిని సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని, నిజంగా అర్హులైన వాళ్ళు అప్లై చేసుకునేందుకు ఈనెల చివరి వరకు గడువు తేదీని పెంచాలని అన్నారు.

# గ్రామాల్లో విద్యుత్ కోతలు దోమల బెడదతో అల్లాడుతున్న ప్రజలు

**లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు కోతను ఎత్తివేయాలి- సిపిఎం**

**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 10. (నంది పత్రిక ):**నంద్యాల. లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు కోతలను వెంటనే విరమించుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెన్న, బాల వెంకట్ గా తెలియజేశారు.గురువారం స్థానిక నంద్యాల పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లెల్లో డ్రైనేజీ వ్యవస్థ సరింగా లేకపోవడం వల్ల రోడ్లపై నీళ్లు నిలువ ఉండటం వల్ల అక్కడ దోమలు చేరి ప్రజలకు కుట్టడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అంటురోగాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు.వర్షాలు లేక ప్రజలకు పనులు లేక పూట గడవని పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా విద్యుత్ అధికారులు లోడ్ రిలీఫ్ పేరిట పల్లెల్లో కరెంటు ను సాయంత్రం 6 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు కరెంటు కోతలతో పిల్లలు, వృద్ధులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న స్థానిక అధికార పార్టీ నాయకులు , విద్యుత్ అధికారులు చోద్యం చూస్తున్నారని అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే నిరంతరం కరెంటు ఇస్తామని చెప్పి గద్దెనెక్కినటువంటి ప్రభుత్వం నిరంతరం రాత్రి సమయాల్లో కేవలం గ్రామీణ ప్రాంతాల్లో కోతలు విధించడం చాలా దుర్మార్గంగా ఉందని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని ,ప్రజలు ఆగ్రహానికి గురికాకుండా విద్యుత్ అధికారులు కరెంటు కోతలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సంజీవ రాయుడు రామకృష్ణుడు పాల్గొన్నారు.




## రుద్రవరం కేజీబీవీలో ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమం




**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 10 (నంది పత్రిక):** రుద్రవరం కేజీబీవీ పాఠశాలలో గురువారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కౌన్సిలర్ ఆర్. హనీఫా మరియు సిబ్బంది ఆధ్వర్యంలో “చర్య ద్వారా ఆశను కల్పిద్దాం” అనే ఇతివృత్తంతో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని, ఆశావాదాన్ని పెంపొందించేలా ‘హోప్ ట్రీ‘, చర్చలు మరియు చిన్న నాటికల ద్వారా ఒత్తిడి నిర్వహణ, తోటివారికి అండగా నిలవడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. సమస్యలు వచ్చినప్పుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా కౌన్సిలర్ సహాయం తీసుకోవాలని వివరిస్తూ, “సహాయం కోరడం బలహీనత కాదు, అది ధైర్యానికి గుర్తు“ అని కౌన్సిలర్ విద్యార్థులకు సూచించారు. చివరగా విద్యార్థులతో ఆశ, దయలపై ప్రతిజ్ఞ చేయించగా, పాఠశాలలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పాటు చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో బుల్లెట్ ట్రైన్ హబ్

తెలంగాణ రవాణా రంగాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతిష్ఠాత్మక అడుగులు వేస్తున్నాయి. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న బుల్లెట్ ట్రైన్ హబ్‌కు మొదటి అడుగు పడింది. హైదరాబాద్ మహా నగరాన్ని దేశంలోనే మొట్టమొదటి హైస్పీడ్ బుల్లెట్? ట్రైన్ కనెక్టివిటీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో బుల్లెట్? ట్రైన్? హబ్?ను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో భారీ ఇంటిగ్రేటెడ్ మొబిలిటీ హబ్ పేరిట (సమీకృత సమగ్ర రవాణా కేంద్రం) ఏర్పాటు చేయబోతున్నారు. ఈ మెగా మల్టీ మోడల్ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారులు అధికారికంగా ప్రారంభించారు. ఈ భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కోసం శంషాబాద్-తుక్కుగూడ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డును ఆనుకుని ఉన్న బహదూర్‌గూడ పరిధిలో 796.28 ఎకరాల భూమిని సేకరించనున్నారు.

## చైనా షిప్‌యార్డ్‌లో అగ్నిప్రమాదం.. కార్గో నౌకలో 20 మంది మృతి

చైనాలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. కింగ్‌డావో బీహై షిప్‌యార్డ్‌లో మరమ్మతుల నిమిత్తం నిలిపి ఉంచిన ఒక కార్గో నౌకలో భారీగా మంటలు చెలరేగాయి. ఈ విషాద ఘటనలో సుమారు 20 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు గల్లంతయ్యారు.

## బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలో వినాయక చవితి వేడుకల సమన్వయ సమావేశం.



**బేతంచెర్లసెప్టెంబర్ 10(నందిపత్రిక).** శాంతియుత వాతావరణంలో, పర్యావరణ హితంగా గణేష్ పండుగ జరుపు కోవాలని వినాయక చవితి వేడుకల సమన్వయ సమావేశంలో బేతంచెర్ల మండల, పట్టణ ప్రజలకు పిలుపు నిచ్చారు.వినాయక నిమజ్జన మహోత్సవాల సమయంలో ప్రజలకు మరియు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా, వినాయక ఘాట్ కానుగాశ్రీల వాగు ( బేతంచెర్ల నుండి కర్నూలుకు పోవు రోడ్ ) వద్ద అవసరమైన మౌలిక వసతులు,లైటింగ్,రోడ్ల నిర్మాణం మరియు పారిశుధ్య ఏర్పాట్లతో ఘాట్‌ను మోడల్‌గా అభివృద్ధి పరచాలని కమిటీ ప్రతినిధులు కోరారు.రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని,బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయం నందు బుధవారం ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి నగర పంచాయితీ కమీషనర్ డి. హరిప్రసాద్, బేతంచెర్ల మండల తహసీల్దార్ నాగమణి బేతంచెర్ల సిఐ వెంకటేశ్వరరావు మరియు స్థానిక వినాయక చవితి ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా,శాంతియుత వాతావరణంలో మరియు పర్యావరణ హితంగా జరుపు కోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా,ప్రతి ఒక్కరూ మట్టి గణ పతులను ప్రతిష్టించి పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాల వినియోగాన్ని నివారించాలని కోరారు. వినాయక మండపాల ఏర్పాటు మరియు మైక్ సెట్ల వినియోగానికి సంబంధించి, సంబంధిత పోలీసు మరియు నగర పంచాయతీ అధికారుల నుండి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.ఉత్సవ కమిటీ సభ్యులు మరియు నిర్వాహకులు పోలీసు శాఖ సూచించిన ముందస్తు భద్రతా మార్గదర్శకాలను మరియు సమయ వేళలను ఖచ్చితంగా పాటించాలని, బేతంచెర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వరరావు తెలిపారు. మండపాల సమీపంలో పారిశుధ్య లోపం తలెత్తకుండా, నగర పంచాయతీ తరపున ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని, విద్యుత్ అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ హరిప్రసాద్ స్పష్టం చేశారు.వినాయక చవితి వేడుకలను విజయవంతం చేయడానికి ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు అధికారులు సమన్వయంతో సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు, భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలో 28 వార్డులకు 56 పోలింగ్ స్టేషన్ల జాబితా (డ్రాఫ్ట్) విడుదల.



**బేతంచెర్ల సెప్టెంబర్ 10 ( నందిపత్రిక ).** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా బేతంచర్ల నగర పంచాయతీ పరిధిలోని 28 వార్డులకు గాను, మొత్తం 56 పోలింగ్ స్టేషన్ల (పోలింగ్ స్టేషన్స్ ) ముసాయిదా జాబితాను గురువారం నాడు బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయంలో కమీషనర్ డి. హరి ప్రసాద్ విడుదల చేశారు. (అన్నీక్చురే -1) పోలింగ్ స్టేషన్ వివరాలను నగర పంచాయతీ కార్యాలయ నోటీస్ బోర్డు నందు ప్రచురించడం జరిగిందని తెలిపారు.జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్న యెడల 11.09.2026 శుక్రవారం లోగా ఈ కార్యాలయానికి సమర్పించ వలయునని కమీషనర్ తెలియ జేశారు.

## పదవి ఇచ్చేది అధిష్ఠానం.. రేవంత్‌రెడ్డి కాదు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

సీఎం, తాను ఎప్పుడూ తిట్టుకోవాలని కొందరి చూస్తున్నారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. సీఎంతో తనకు భిన్నాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయన్నారు. మంచి జరిగితే మంచి, చెడు జరిగితే చెడు అని చెప్పడం తన నైజమని వివరించారు. అసెంబ్లీలో సీఎల్పీ సమావేశం అనంతరం ఆయన మీడియా చిట్?చాట్ నిర్వహించారు. మంత్రి పదవి కోసం రాజీపడినట్లు ప్రచారం చేస్తున్నారని, కానీ కలిస్తే కాంప్రమైజ్, కలవకపోతె గ్యాప్ పెరిగిందని ప్రచారం చేయడం సరికాదన్నారు. మంత్రి పదవి ఇచ్చేది అధిష్ఠానం కానీ రేవంత్‌రెడ్డి కాదని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.

## విద్యార్థులకు క్రీడా వస్తువులు స్టీల్ ప్లేట్లు గ్లాసులు పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 10. (నంది పత్రిక ):** నంద్యాల ఎమ్మెస్ నగర్ లోని మున్సిపల్ హై స్కూల్ కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ గవర్నర్ దండే దస్తగిరి సహకారంతో 12 వేల రూపాయలు విలువచేసే స్టీల్ ప్లేట్లు గ్లాసులు మరియు ఫుట్ బాల్స్ వాలీ బాల్స్ స్కిప్పింగ్స్ చెస్ బోర్డ్స్ ఫ్లయింగ్ డిస్కులు మరియు రింగ్ బాల్స్ ఆట వస్తువులను స్కూలు ఉపాధ్యాయులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సుధా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వారి ఆరోగ్యరీత్యా క్రీడలు గాని ఎంతో ముఖ్యమని తెలిపారు విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉన్నత స్థానంలో ఎదిగి సమాజసేవ చేయాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ మరియు దాత దండే దస్తగిరి సుబ్బరామయ్య రామచంద్రయ్య కామిని బాలకృష్ణ విజయ శేఖర్ రెడ్డి లక్కా భూషణం యుగంధర్ రెడ్డి చెన్నకేశవరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ నాగశేషులు నిర్మల మర్రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు రుద్రవరం మోడల్ స్కూల్ విద్యార్థినుల ఎంపిక



**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 10 (నంది పత్రిక):** నంద్యాల ఎస్.పి.జి. గ్రౌండ్‌లో ఆగస్టు 30వ తేదీన జరిగిన జిల్లా స్థాయి సీనియర్ బేస్‌బాల్ సెలక్షన్స్‌లో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఎంపికల్లో సత్తా చాటిన వెంకటకల్పన, సుప్రజ, పవిత్ర, ఉదయభాను, వెంకటలక్ష్మి, లక్ష్మీకళ్యాణి, పద్మజ, రాధిక, గంగోత్రి.. ఈ నెల 12, 13, 14 తేదీలలో పుట్టపర్తిలో జరగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్‌బాల్ పోటీల్లో నంద్యాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. నిరంతర సాధన, క్రమశిక్షణతోనే విద్యార్థినులు ఈ ఘనత సాధించారని, క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఫిజికల్ డైరెక్టర్ పి.డి. శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేయగా; రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం ఆకాంక్షిస్తూ విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# బాలల హక్కుల పరిరక్షణకు పటిష్ట చర్యలు





### బాలకార్మిక వ్యవస్థ, భిక్షాటనను పూర్తిగా అరికట్టాలి బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు కె.జి. పద్మలత

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక:** బాలలతో భిక్షాటన చేయించడం, వారిని బాలకార్మికులుగా మార్చడం వంటి చర్యలను పూర్తిగా అరికట్టాలని, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్ల వద్ద నిరంతరం నిఘా ఉంచి బాలలను రక్షించి వారికి తగిన ఆశ్రయం, విద్య, సంరక్షణ అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కె.జి. పద్మలత అధికారులను ఆదేశించారు. కడప జిల్లాలో గురువారం విస్తృతంగా పర్యటించిన ఆమె పలు సంక్షేమ కేంద్రాలు, ఆసుపత్రులు, కారాగారాలు, వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న సంక్షేమం, వైద్య సేవలు, విద్య, వసతి, పౌష్టికాహారం, సంరక్షణ సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా.. బాలల సంక్షేమం, సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ సేవలు ప్రతి చిన్నారికి సమర్థవంతంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.పుట్టంపల్లి యానాది కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం, వైద్య సేవలను పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్య, హాజరు, ఎదుగుదల పర్యవేక్షణ రికార్డులను తనిఖీ చేసి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కడప కేంద్ర కారాగారం, మహిళా జైలును తనిఖీ చేసిన కమిషన్ సభ్యురాలు ఖైదీలకు కల్పిస్తున్న వసతులు, భోజనం, వైద్య సేవలను పరిశీలించారు. 18 సంవత్సరాల లోపు వయస్సున్న మైనర్లు ఎవరైనా రిమాండ్‌లో ఉన్నారా అనే అంశంపై ప్రవేశ రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనల అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఖైదీల నైపుణ్యాభివృద్ధి, పునరావాసం కోసం నిర్వహిస్తున్న సబ్బుల తయారీ, బేకరీ, కుట్టు శిక్షణ, ఇనుము తయారీ విభాగాలను పరిశీలించి వాటి నిర్వహణను అభినందించారు. స్థానిక మానసిక ఆరోగ్య ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, సలహా సేవలు, పౌష్టికాహారం, వార్డుల పరిశుభ్రతను పరిశీలించారు. నూతన రిమ్స్‌లోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం, పిల్లల వార్డులను తనిఖీ చేసి వైద్య పరికరాల లభ్యత, చిన్నారులకు అందుతున్న అత్యవసర వైద్య సేవలను పరిశీలించారు. అంకితభావంతో సేవలందిస్తున్న నర్సింగ్ సిబ్బందిని అభినందించారు.వన్‌స్టాప్ కేంద్రాన్ని సందర్శించి ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు అందుతున్న రక్షణ, న్యాయ, వైద్య సహాయ సేవలను పరిశీలించారు. కొండాయపల్లిలోని ప్రత్యేక దత్తత సంస్థను సందర్శించి చిన్నారుల సంరక్షణ, ఆహారం, వైద్య పరీక్షలు, దత్తత ప్రక్రియ నిబంధనల అమలును సమీక్షించారు.ప్రభుత్వ బాలుర వసతి గృహం, పరిశీలన గృహాలను సందర్శించి బాలురకు అందుతున్న భోజనం, విద్య, వసతి, వృత్తి విద్యా శిక్షణ సౌకర్యాలను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. ఆయా గృహాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి పి. రమాదేవి, జిల్లా మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి సమన్వయకర్త శ్రీమతి ఎం. శ్రీదేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి.ఆర్. సుభాష్ యాదవ్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




## తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత ఐలమ్మ



**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ :10 :(నంది పత్రిక)** చిట్యాల ఐలమ్మ తొలి భూ పోరాటానికి పలికిన సాహస వనిత అని, రాష్ట్ర రజక సంక్షేమ సంఘం మాజీ నాయకులు బస్తిపాటి మౌలాలి, మండల రజిక సంక్షేమ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు, నాగభూషణం అన్నారు. రైతుల సాయుధపోరాట వీర నారి చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి మండల కమిటీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బస్తిపాటి మౌలాలి, రామాంజనేయులు, ప్రచార కార్యదర్శి నాగభూషణం, మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో ఐలమ్మ ఒక మహోన్నతమైన స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తి ధైర్యము ఈ తరానికి ఆదర్శము కావాలిన్నారు. పోరు బాట పట్టించి 10 లక్షల ఎకరాల భూములను భూస్వాముల నుండి పేదలకు పంచిన చరిత్ర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానిద న్నారు. ఆమె ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈనెల 26వ తేదీన ఐలమ్మ జయంతి కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు రమేష్, గోపాల్, పాల్గొన్నారు.

## జీవితం అమూల్యమైనది ఆశయంతో ముందుకు సాగండి: సి డి పి ఓ శంషాద్ బేగం




**డోన్ : నంది పత్రిక సెప్టెంబర్ 10** పట్టణంలో గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శంషాద్ బేగం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రా ప్రదేశ్ బి.సి. గురుకుల పాఠశాల నందు ప్రపంచ ఆత్మ హత్యల నివారణ దినోత్సవం-2026, బాల్య వివాహల కలిగే నష్టాలు, పాక్సో చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శంషాద్ బేగం మాట్లాడుతూ బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా బాగా చదివి ఉన్నత స్థాయి ఉద్యోగులుగా కావాలని తెలిపారు. ఏదైనా సమస్య వస్తే ధైర్యంగా ఎదుర్కునే సామర్థ్యం మీలో ఉండాలని ప్రతి విషయము తల్లి తండ్రులకు చెప్పాలని తెలిపారు అలాగే పిల్లలు రక్త హీనతకు గురికాకండ తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే న్యూట్రిషన్ పై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ విభాగం - ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితం చాలా విలువైనదని పదవ తరగతి లో ఫెయిల్ అయిన మార్కులు సరిగ్గా రాలేదని ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆత్మహత్య పరిష్కారం కాదని అలాంటి వారు ఒంటరి వారు కాదని ఇందుకోసం 14416 టెలి మానస్ హెల్ప్ లైన్ 24 గంటలు పని చేస్తుందని తెలిపారు అలాగే పిల్లలకు బాలల హక్కులు అయిన

1. జీవించే హక్కు 2. రక్షణ పొందే హక్కు 3. అభివృద్ధి చెందే హక్కు 4. భాగస్వామ్య హక్కుల గురించి

బాలికలకు వివరించారు. అలాగే ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి , పోలీస్ హెల్ప్ లైన్100 కి, ఉమెన్ హెల్ప్ లైన్181 నంబర్లకు కాల్ చేసి చెప్పవచ్చు అన్నారు. చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. ప్రస్తుతం బాలికలు సమాజం ఎదుర్కుంటున్న సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అని వివరించారు. తదుపరి ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పరమేశ్వరి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఒక్క చదువు ద్వారానే సమాజం లో బాలికల గౌరవం పెరుగుతుందని మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం పిల్లల మంచి భవిష్యతు కోసం కొన్ని కోట్లు ఖర్చుపెడుతుంది అని తల్లికి వందనం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును తీర్చిద్దుకోవాలని తెలిపారు. రఘు నాయక్ (మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్-2) మాట్లాడుతూ బడికి రోజు రావడం ద్వారా మంచి చదువుతూ పాటు , మంచి గుణాలు వస్తాయని బాగా చదవడం ద్వారా బాల్య వివాహాలను కూడా అరికట్టోచు అని తెలిపారు. అపరిచితుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని ఎవరిని అంత త్వరగా నమ్మకూడదని మిమ్మల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే తల్లితండ్రులకి లేదా టీచర్లకు చెప్పాలని తెలిపారు.బాలికల.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు రజియా, హరిత మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అక్కసు తో పొలంలో గడ్డి మందు కొట్టినందుకు..

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 10 :** కుటుంబంలో మనస్పర్ధలు కారణంగా తోటి రైతు పొలంలో గడ్డి మందు కొట్టి పంటను పాడు చేశారని బాధిత రైతు గురువారం బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తాడి మహేశ్వర్ రెడ్డి కి బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు పొలిమేరలో రెండు ఎకరాల పొలం ఉంది. ఈ పొలంలో మహేశ్వర్ రెడ్డి వరి సాగు చేశారని తెలుస్తోంది. కొత్త పల్లి గ్రామానికి చెందిన తాడి లక్ష్మిరెడ్డి ఆయన భార్య విజయలక్ష్మి కలిసి పొలంలో అక్రమంగా ప్రవేశించి ఎకరా వరి పొలంలో ఈ నెల 5న గడ్డి మందు కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గడ్డి మందు కొట్టిన తర్వాత పొలం ఎండిపోవడంతో గుర్తించిన తాడి లక్ష్మిరెడ్డి, ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబంలో దాయాదుల మధ్య ఏర్పడిన మనస్పర్ధలను మనసులో పెట్టుకొని దాడి లక్ష్మిరెడ్డి పొలంలో గడ్డి మందు కొట్టారని పోలీసు లకు ఫిర్యాదుఅందింది.ఈ మేరకు ఎస్సై జగన్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లడఖ్‌కు త్వరలోనే ప్రత్యేక హోదా..

గత నాలుగేళ్లుగా లడఖ్ ప్రజలు చేస్తున్న డిమాండ్ నెరవేరే సూచనలు కనిపిస్తున్నాయి. లడఖ్ ప్రాంతానికి ఆర్టికల్ 371 కింద రాజ్యాంగ పరిరక్షణలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. అలాగే హిమాలయ ప్రాంతమైన లడఖ్ పాలన కోసం భారతదేశంలోనే మొదటిసారిగా 'సూయీ జెనెరిస్' నమూనాలో ఒక ఎన్నికైన పాలక మండలిని ఏర్పాటు చేయనున్నారు. ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో లడఖ్ చీఫ్ సెక్రటరీ ఆశిష్ కుంద్రా మాట్లాడుతూ.. లడఖ్‌కు తగిన రాజ్యాంగ పరిరక్షణలు కల్పించేందుకు పార్లమెంట్ ఆర్టికల్ 371ని సవరిస్తుందని తెలిపారు.లడఖ్‌కు రాజ్యాంగ పరిరక్షణలు కల్పించడం, ఎన్నికైన మండలిని ఏర్పాటు చేసే ప్రక్రియను కేంద్ర హోం శాఖ ఇప్పటికే ప్రారంభించిందని ఆయన చెప్పారు.

# రోడ్ల ఆక్రమణలు తొలగించి.. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలి

## హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు డిమాండ్





**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 10 (నంది పత్రిక):** వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని ప్రధాన రహదారులపై ఉన్న ఆక్రమణలు, బంకులను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు అధికారులను డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ నుంచి బద్వేల్ రోడ్డు వైపు ఉన్న రహదారిపై పలువురు ఆక్రమణలు చేసి బంకులు ఏర్పాటు చేయడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బస్సులు, లారీలు, కార్లు, ఇతర భారీ వాహనాలు పట్టణంలోకి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. రోడ్లను ఆక్రమించి బంకులు ఏర్పాటు చేయడంతో వాహనాలను పక్కకు నిలిపేందుకు కూడా స్థలం లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యపై అనేకసార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఆర్అండ్‌బీ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారులపై ఉన్న ఆక్రమణలను తొలగించి, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల తరఫున కోరుతున్నట్లు ముత్యాల ప్రసాద్ రావు తెలిపారు. ఈ విషయంపై మరోసారి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

# “44వ ఇఎన్టీ (ఈ ఎన్ టీ ) రాష్ట్ర స్థాయి సదస్సు నేటి నుండి ప్రారంభం




**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు మెడికల్ కాలేజీలో 11,12,13 తేదీల్లో నిర్వహించనున్న ఇఎన్టీ (ఈ యన్ టీ ) రాష్ట్రస్థాయి సదస్సు మరియు వర్క్‌షాప్‌లకు సంబంధించి కార్యక్రమ నిర్వాహకులు గురువారం కర్నూలు మెడికల్ కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపల్ డాహరి చరణ్ ను కలిసి బ్రోచర్ ను అందచేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాము లో ఇఎన్టీ ఈ భాగపు అధిపతి డాక్టర్ హరికృష్ణ ఏవోఐ కర్నూల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహేంద్ర కుమార్ లు ప్రిన్సిపాల్ ను కలిసి మూడు రోజుల కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ రాష్ట్ర శాసనసభకు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ,ప్రిన్సిపల్, సూపరిండెంట్ అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి సదస్సుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈఎన్టీ వైద్య నిపుణులు, వైద్యులు పాల్గొననున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు ప్రీకాన్ఫరెన్స్ లో భాగంగా ఈఎన్టీ వైద్యరంగంలో మానవ నమూనాలపై వివిధ ఈఎన్టీ ప్రొసీజర్ , పరీక్షలు, ఆధునిక చికిత్సా విధానాలు, శస్త్రచికిత్సా పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే విధంగా వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇఎన్టీ వైద్యరంగంలో తాజా అధునాతన పరిజ్ఞానాన్ని వైద్యులకు అందించడంతో పాటు, వైద్య నిపుణుల మధ్య అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజీ లో నిర్వహిస్తున్న ఈ రాష్ట్ర సదస్సుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్ నిర్వాహకులకు తెలిపారు.

# 8వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో మంత్రి టీజీ భరత్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, జి యస్ డి పి వృద్ధి, తాగునీటి వసతులు, గృహనిర్మాణం, జలధారతో పాటు జిల్లాల ఉత్తమ విధానాలపై చర్చించారు. ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమం అందించేలా సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో సీఎం దిశానిర్దేశం చేశారు.

# ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటా...

## టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

## ప్రమాద బాధ్యత కుటుంబాలను పరామర్శించిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి



**చాగలమర్రి సెప్టెంబర్ 10 నంది పత్రిక** ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటానని ఆళ్లగడ్డ నియోజకవర్గం భూమా యువసేన నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అన్నారు. గురువారం చాగలమర్రిలోని ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డ యువకుడు జిగి గారి కొలిమి లాజంను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా చాగలమర్రి పట్టణానికి చెందిన దూదేకుల సయ్యద్ మృతి చెందడంతో సయ్యద్ కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాల సహకారం అందిస్తూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి ఆపద వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. ఈయన వెంట మాజీ సర్పంచ్ ఆన్సర్ భాష, కొలిమి హుస్సేన్ వలి , మౌలాలి, తదితర నాయకులు ఉన్నారు.

# సెప్టెంబర్ 11న గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెకు ముడి సైన్స్ సంబరాలు

## పాఠశాలలో ‘చెకుముకి సైన్స్ సంబరాలు2026’ మండల స్థాయి పరీక్ష




**నంది పత్రిక గడివేముల** విద్యార్థుల్లో దాగి ఉన్న మేధస్సుకు పదును పెట్టడంతో పాటు, వారిలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని, వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా జన విజ్ఞాన వేదిక ( జె.వి.వి ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘చెకుముకి సైన్స్ సంబరాలు2026’ మండల స్థాయి పరీక్ష ఈ నెల 11వ తేదీన గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జేవీవీ మండల అధ్యక్షుడు వై . అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేందుకు, వారి సృజనాత్మకతను వెలికితీసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ పరీక్షలో మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ శాస్త్రీయ ప్రతిభను చాటుకోవాలని కోరారు.

**పరీక్ష వివరాలు:** తేదీ: 11-09-2026 (శుక్రవారం) **సమయం:** ఉదయం 10:00 గంటలకు **వేదిక:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గడివేముల మండల పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులను పరీక్షకు సిద్ధం చేసి, అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించాలని జేవీవీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జేవీవీ నాయకులు చిన్నయ్య తాలూరి, బి . రామ పుల్లారెడ్డి, అబ్దుల్ రావుఫ్ తదితరులు పాల్గొన్నారు. జన విజ్ఞాన వేదిక ( జె వి వి) గడివేముల మండలం

# వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం..



**చాగలమర్రి సెప్టెంబర్ 10 నంది పత్రిక** చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ కరోనా సమయంలో మృతి చెందిన శ్రీనివాసులు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు గురువారం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణమ్మ, రవీంద్ర, శ్రీనివాస్, మనోజ్, ఏకేశ్వరి, వరలక్ష్మి, మెక్కలూరి రాజశేఖర్, కాశీనాథ్, వల్లంకొండు సాయి సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యే శరణ్యం కాదు.. జీవితం ఎంతో ఉంది... డిసిపిఓ స్వప్న ప్రియదర్శిని..



**చాగలమర్రి సెప్టెంబర్ 10 నంది పత్రిక** మానవ జీవితాన్ని బ్రతికి సాధించాలి తప్ప ఆత్మహత్య శరణ్యం కాదని, జీవితం ఎంతో ఉందని అర్ధాంతరంగా జీవితం ముగిసిపోకుండా జయించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి ( డిసిపిఓ ) స్వప్న ప్రియదర్శిని అన్నారు. గురువారం చాగలమర్రిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిసిపిఓ హాజరయ్యారు. ఈమెతో పాటు మానసిక కౌన్సిలర్ డాక్టర్ వి రత్న కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి చిన్న విషయానికి సున్నితత్వంతో ఆలోచించకుండా, క్షణికా వేశానికి గురికాకుండా జ్ఞాన యుక్తంగా సమస్యను ఎదుర్కోవాలన్నారు. ఆశ ఉంది జీవితం ఉంది అనే నినాదంతో బాల బాలికలు వారి గళం విప్పి ధైర్యంగా మాట్లాడే విధంగా, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనుటకు విద్యార్థులకు, మరి ముఖ్యంగా కిషోర బాలికలకు ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినులను సాటి విద్యార్థిని వద్ద అవహేళనగా మాట్లాడకూడదని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ఉన్నత స్థాయికి తీసుకురావాల్సిన బాధ్యత ఉపాధ్యాయునిలదే అన్నారు. కలలను సాకారం చేసుకునే విధంగా సహకరించాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ జాతీయ పోషణ మాసం గురించి తెలియజేస్తూ మాంసపుకృతుల వలన కలిగే ఆరోగ్య ఫలితాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలు శుభ్రత కలిగి ఉండాలని సూచించారు. అలాగే మానసిక కౌన్సిలర్ డాక్టర్ రత్న కిషోర్ మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా పరిపుష్టి కలిగి ఉండడం ద్వారా అత్యధిక విజయాలను సాధించవచ్చు అన్నారు. కేజీబీవీ ఎస్ ఓ స్వప్న కుమారి మాట్లాడుతూ యోగాభ్యాస వలన, ఏకాంత విద్య వలన, ఆధ్యాత్మిక చింత కలిగి ఉండడం ద్వారా మానసిక వైద్యులు చెప్పిన రీతిగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ ఓబులమ్మ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, అంగన్వాడి టీచర్లు తదితరులు ఉన్నారు.

# నంద్యాల బాపూజీ నగర్‌లో విద్యుత్ సమస్య పరిష్కారం

## స్పందించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్




**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 10 ( నంది పత్రిక )** నంద్యాల మండలం పాండురంగాపురం పరిధిలోని బాపూజీ నగర్ ఏరియాలో గత కొంతకాలంగా తీవ్ర విద్యుత్ సమస్యకు టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ చొరవతో పరిష్కారం లభించింది. బాపూజీ నగర్‌లో విద్యుత్ సరఫరా సరిగ్గా రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు, నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ గారిని కలిసి తమ సమస్యను విన్నవించారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన ఫయాజ్, సంబంధిత విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి బాపూజీ నగర్‌లో విద్యుత్ సమస్యను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. నాయకుడు ఫయాజ్ చొరవతో అధికారులు స్పందించి విద్యుత్ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు . తమ సమస్య పట్ల తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేసిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారికి బాపూజీ నగర్ గ్రామస్తులు మరియు ప్రజలు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

# కడప తాలూకా ఎస్సై నారాయణ మాట్లాడుతూ మీరు సక్రమమైన పద్ధతుల వాహనం నడపండి అడ్డదిడ్డంగా నడపవద్దు వారికి మంచి మాటలు చెప్పడం జరిగింది



**నంది ప్రతినిధి, సెప్టెంబర్ 10 కడప జిల్లా.** కడప నగరంలోని చెమియాపేట సర్కిల్ దగ్గర కడప తాలూకా ఎస్ఐ నారాయణ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, ఆర్సి లేకోకుండా, లేకోకుండా, సిల్ట్ బెల్ట్ లేకుండా, మహిళలకు పిల్లలకు సీట్ బెల్ట్ లేకుండా పది, ఆర్ సి లేకుండా రెండు, మొత్తం 20 వాహనంలో తనిఖీ చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మరి ఒకసారి ఇటువంటి తప్పు చేయొద్దని వారిని వాళ్ళకి వివరిస్తూ చెబుతూ తాలూకా సిబ్బంది. వారిని ఎంతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ ఇకమీదట ఇటువంటి తప్పులు చేయకండి. హెల్మెట్ ఉంటే ఎటువంటి ప్రమాదకరాలు జరగవు సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని వారికి హితవు చెప్పారు. అలాగే కొంతమంది వాహనాలు ఆపకుండా స్పీడ్గా వెళుతుంటే అయ్యా మీరు నిదానంగా వాహనం నడపండి మమ్మల్ని చూసి మీరు పరిగెత్తవదు అని పోలీస్ సిబ్బంది వారికి ముగ్గురు వెళుతుంటే ఆపి వారికి మర్యాదపూర్వకంగా వారికి పిలిపిచ్చి కడప తాలూకా సిబ్బంది వివరంగా వారికి చెప్పడం జరిగింది



# ఆక్రమణలు తోగించకుండానే కాలువల నిర్మాణం



**డోన్:నంది పత్రిక సెప్టెంబర్ 10** డోన్ పట్టణం శ్రీరాంనగర్ కాలనీ లో 30 అడుగుల రోడ్డులో కొత్త కాలువలు నిర్వహించుచున్నారు. ఒకవైపు కాలువ పూర్తిగా అయిపోయినది రెండోవైపు ఆక్రమ కట్టడాలను తొలగించి కాలువ వేయమని కమిషనర్ వారికి విన్నవించు కున్నాము. కమిషనర్ తక్షణమే స్పందించి అక్రమంగా రోడ్ మీదకు వచ్చిన కాంపౌండ్ ను తొలగించాలని అక్కడి 4 కుటుంబాల వాళ్లకు తెలియచేశారు. కానీ కొంతవరకు మాత్రమే తొలగించారు. ఇంకను ఆక్రమణలు ఉన్నా కాలువల నిర్మాణం చేపడుతుండటం అర్థం కావడం లేదు. అదే విషయాన్ని మరోసారి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఈరోజు సాయంత్రం ఆ ప్రాంతానికి వచ్చారు. కానీ ఏ విధమైన చర్యలు చేపట్టక పోవడం గమనార్హం. అందుకని ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మిగులు ఆక్రమణలు సైతం తొలగించి 30 అడుగుల రోడ్డు వచ్చేటట్లు ప్లాన్ ప్రకారం కాలువలు వంకర లేకుండా చక్కగా పోయేటట్లు చర్యలు తీసుకోగలరు ఒకరికి ఒక న్యాయం ఇంకొకరికి ఒక న్యాయం లేకుండా సరైన న్యాయం చేయవలసిందిగా శ్రీరామ నగర్ కాలని వాసులమైన మేము కోరుచున్నాము.

# రేషన్ కార్డు ఉంటే ఇన్‌కమ్ సర్టిఫికేట్ అవసరం లేదు: ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ మురారి.



**వెలుగోడు సెప్టెంబర్ 10 (నంది పత్రిక):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల దరఖాస్తుదారులకు రేషన్ కార్డు ఉంటే ఇన్‌కమ్ సర్టిఫికేట్ అవసరం లేదని వెలుగోడు ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో గంధం మురారి తెలిపారు. దరఖాస్తుదారులు అనవసరంగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూతిరగవద్దనిఆయన సూచించారు. అలాగే, డప్పు కళా కారులు, చర్మ కళాకారులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు వంటి ప్రత్యేక కేటగిరీల వారికి మాత్రమే కుల ధ్రువీకరణ పత్రం (క్యాస్ట్ సర్టిఫికేట్) అవసరమని, మిగతా సాధారణ కేటగిరీల వారికి క్యాస్ట్ సర్టిఫికేట్ కూడా అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.

# వడ్డెమాన్ లో జాతీయ పోషకాహార మాసోత్సవాలు..!

## - మన అంగన్వాడీ - మన బాధ్యత

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ



**నందికొట్కూరు సెప్టెంబర్ 10( నంది పత్రిక)** మన అంగన్వాడి మన బాధ్యత అనే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా చేస్తున్న 9వ జాతీయ పోషకాహార మాసొత్సవాల లో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ గురువారం వడ్డెమాన్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం -1 లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు ,బాలిం తలు, మహిళలు పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు నెలరోజుల పాటు జరిగే ఈ పోషణ మాసొత్సవాలు జరుగుతాయి అన్నారు. పోషణ మాసోత్సవంలో ప్రధాన ఉద్దేశం ఆరోగ్యవంతమైన పిల్లలు పోషకాహారంతో కూడిన కుటుంబాలు అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి బలమైన సమాజాన్ని తీర్చిదిద్దడం అన్నారు. ఈ ఏడాది పోషణ మాసం సందర్భంగా ఐదు వారాలకు ఐదు ప్రధాన అంశాలను ఎంపిక చేశారు అన్నారు. థీమ్-1 ఆహార వైవిధ్యం స్థానికగా లభించే పోషక వనరుల వినియోగంపై తలలో అవగాహన కల్పించడం. థీమ్ -2 అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలు పోషకాహార పంపిణీ .చిన్నారుల సంరక్షణ అంశాలపై తల్లిదండ్రులతో చర్చలు నిర్వహించడం. థీమ్ -3 సమాజ భాగస్వామ్యం.ప్రజల బాధ్యత మరియు పోషణ కార్యక్రమంలో కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని పెంపొందించడం. థీమ్- 4 బాల్య వికాసానికి తొలి వెయ్యి రోజుల ప్రాముఖ్యత సరైన పోషకాహారం మరియు ప్రారంభ ప్రేరణ పై అవగాహన కల్పించడం. థీమ్- 5 ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం కింద అర్హులైన గర్భిణులందరికీ 100% నమోదు పూర్తి చేయడం. తదితర వాటిపై అవగాహన బాలింతలు, గర్భిణీలు మరియు తల్లిదండ్రులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శెట్టి లలితమ్మ , ఇందిరమ్మ ఆయా శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# ఉప్పెనలా ఎగిసిపడ్డ అఖిలపక్ష పోస్టుకార్డుల విప్లవం!





**పరిరక్షణే ధ్యేయం.. వ్యవసాయ పరిశోధనా స్థానం నుంచి కలెక్టరేట్‌ను తక్షణమే ఖాళీ చేయాలి!**

**రైతుల కడుపు కొట్టి పార్టీ ఆఫీసా? నూనెపల్లె మార్కెట్ యార్డు భూకేటాయింపును వెంటనే రద్దు చేయాలి!**

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 10 ( నంది పత్రిక )** నంద్యాల పవిత్రమైన వ్యవసాయ పరిశోధనా స్థానాన్న తాత్కాలిక కలెక్టరేట్ పేరిట నిర్వీర్యం చేయడాన్ని, అటు రైతుల సంక్షేమం కోసం ఉద్దేశించిన నూనెపల్లె మార్కెట్ యార్డులో రెండు ఎకరాల స్థలాన్ని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కట్టబెట్టడాన్ని అఖిలపక్ష ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తోంది. ఈ అక్రమ కేటాయింపులు, అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి జననీరాజనం లభించింది. ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై అవగాహన పొందిన ప్రజానీకం, స్వచ్ఛందంగా కదలివచ్చి ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై తమ నిరసన స్వరాల్ని పోస్టుకార్డుల రూపంలో సంతకాలు చేసి పంపారు.

**కాలనీలో హోరెత్తిన చైతన్య పోరు.** గురువారం పట్టణంలోని చీ+హా'ం కాలనీ వేదికగా సాగిన అవగాహన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ.. దాదాపు 125 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ ప్రాంత వ్యవసాయ రంగానికి వెన్నుముక. విత్తన పరిశోధనలు, నూతన సాంకేతికతలు, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఇటువంటి చారిత్రక పరిశోధనా సంస్థ ప్రాంగణంలో కలెక్టరేట్ నడపడం అక్షరాలా పరిశోధనా రంగాన్ని పాతరేయడమే! రైతులకు దక్కాల్సిన ఫలితాలను అడ్డుకోవడమే! వెంటనే అయి.ఏ.అర్.ఎస్. నుండి కలెక్టరేట్‌ను తరలించాలి అని హెచ్చరించారు.

**రైతుల హక్కులపై బరితెగింపు సహించేది లేదు!** అలాగే, రైతుల సంక్షేమానికై ఉద్దేశించిన నూనెపల్లె మార్కెట్ యార్డులోని రెండు ఎకరాల భూమిని ఒక రాజకీయ పార్టీ కార్యాలయానికి ధారాదత్తం చేయడం సహేతుకం కాదని అని నాయకులు ధ్వజమెత్తారు. ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి చేసిన ఈ అక్రమ కేటాయింపును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**రైతు నష్టపోతే సమాజమే కూలిపోతుంది!** రైతు దెబ్బతింటే అది ఒక్క రైతు సమస్య మాత్రమే కాదు; దేశ ఆహార భద్రతకే ప్రమాదం! వ్యవసాయ పరిశోధనా సంస్థలను కాపాడుకోవడం, మార్కెట్ యార్డుల భూములను పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అని నాయకులు పిలుపునిచ్చారు.

**ప్రజాబలంతోనే నిరంకుశత్వానికి చెక్!** ప్రభుత్వం తీరు మారే వరకు, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైన నిర్ణయాలు వెనక్కి తీసుకునే వరకు ప్రజా ఒత్తిడిని తీవ్రతరం చేయడమే ఈ పోస్టుకార్డు ఉద్యమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు తెలుపుతున్న ప్రజల భాగస్వామ్యం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని ఐక్యవేదిక కొనియాడింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, ప్రముఖ న్యాయవాది శంకరయ్య, రైతు కూలీ సంఘం నాయకులు రాజశేఖర్, జూ× సోమన్న, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు పులి కొండన్న, యర్రం శంకర్ రెడ్డి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు షణ్ముఖరావు, క్రిష్టియన్ జీూజ నాయకులు జానయ్య, రైతు నాయకులు శివకుమార్ రెడ్డి, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్, నిట్టూరు సుధాకర్ రావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. **అఖిలపక్ష ఐక్యవేదిక, నంద్యాల**



## రాబరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు ఎస్సై రామిరెడ్డి



**ఉయ్యాలవాడ సెప్టెంబర్ 10, నంది పత్రిక** ఆళ్లగడ్డ సబ్ డివిజన్ ఉయ్యాలవాడ పోలీసు స్టేషన్ పరిధిలోని కాకరవాడ గ్రామానికి చెందిన ప్రసన్న కుమార్, అలాగే వెంకటరవి అనే ఇద్దరు యువకులను రాబరీ కేసులో అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఉయ్యాల వాడ ఎస్ ఐ రామిరెడ్డి తెలిపారు. బుధవారం ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్ లో నిందితులను కనపరిచి ఆయన మాట్లాడితూ కాకరవాడ గ్రామ పొలిమేరలో దూదేకుల జమాల్ అనే కాంట్రాక్టర్ ను కొట్టి, బెదిరించి దౌర్జన్యంగా అతని జేబులోని 5 వేల రూపాయలను బలవంతంగా లాక్కొని ప్రసన్న కుమార్, వెంకట రవి లు పారిపోయా రన్నారు. ఈ విషయం పై ఉయ్యాలవాడ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా గురువారం ఉయ్యాలవాడ లోని కరెంట్ ఆఫీస్ దగ్గర ముద్దాయిలను పట్టుకున్నామన్నారు. వారిని విచారించగా నేరానికి పాల్పడినట్లు ఒప్పుకున్నారని, వారి వద్ద నుంచి ఒక మోటార్ బైకు, 5 వేల రూపాయలు నగదు, అలాగే రెండు స్టీల్ మోటార్ సైకిల్ స్టంప్స్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే మండల పరిధిలో ఎవరైనా దౌర్జన్యానికి పాల్పడినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఉమ్మడి కర్నూలు జిల్లా క్రీడాకారులు ఎంపిక

**రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఖ్యాతి తేవాలన్న జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి**



**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 10 ( నంది పత్రిక )** నంద్యాల... జిల్లా స్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు ఎంపికైనట్లు జిల్లా అసోసియేషన్ చైర్మన్ షేక్షావలి రెడ్డి పేర్కొన్నారు. సబ్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ చైర్మన్ షేక్షావలి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. మార్కాపురం జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపిక అవ్వాలని క్రీడాకారులకు సూచించారు.

## ట్రంప్ డివిడెండ్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర చర్చనీయాంశమైన ప్రకటన చేశారు. రాబోయే మధ్యంతర ఎన్నికల్లో తమ రిపబ్లికన్ పార్టీ విజయం సాధించి, కాంగ్రెస్‌లోని ఉభయ సభలపై నియంత్రణ సాధిస్తే.. దేశంలోని ప్రతి వయోజన అమెరికా పౌరుడికి 5,000 డాలర్లు (సుమారు రూ.4.2 లక్షలు) ఇస్తామని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ సంక్షేమాన్ని ఆయన "ట్రంప్ డివిడెండ్ గా పేర్కొన్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ మధ్యంతర ఎన్నికల సభలో డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రతిపాదన చేశారు. డెమోక్రాట్‌లతో పోటీలో రిపబ్లికన్ పార్టీ ఓటింగ్ సర్వేల్లో వెనుకబడి ఉన్న నేపథ్యంలో, ఓటర్లను ఆకర్షించేందుకు ట్రంప్ ఈ అసాధారణ హామీ ఇచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సభలో ట్రంప్ మాట్లాడుతూ.. "అమెరికా అద్భుతమైన ఆర్థిక విజయం .

## మహిళల ఆర్థిక స్వావలంబనకు నిలువెత్తు రూపం శిల్పా మహిళా సహకార్ బ్యాంక్..మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి






**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 10 ( నంది పత్రిక )** ఎన్నికల కోసమో లేక ఓట్లకోసమో కాకుండా నిస్వార్థంగా గత 10 సంవత్సరాల నుండి నిర్విరామంగా మహిళా సాధికారతకు కృషిచేస్తున్న సంస్థగా మహిళల నమ్మకాన్ని చూరగొన్న సంస్థ శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గెలిచినా ఓడినా ఎటువంటి లాభాపేక్షలేకుండా ఎన్ని అడ్డంకులు వచ్చినా నిలబడి మహిళల అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఆయన తెలిపారు. గురువారం శిల్పా సేవాసమితి కార్యాలయ ఆవరణంలో 167 మంది లబ్ధిదారులైన మహిళలకు 30 లక్షల 63వేల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... శిల్పా కుటుంబం ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేస్తామని, నిజాయితీగా ఉంటామని, నిజమే చెబుతారని, మోసాలు చెయ్యమని స్పష్టంచేశారు. గెలుపు ఓటములకు అతీతంగా నిర్విరామంగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మంచి చేసేవారిని చెయ్యనివ్వకపోగా వారు మంచి చేసేదిలేదని పేర్కొన్నారు. అడ్డుకునే వారికి ఆస్తులు ఉన్నా అధికారాలు ఉన్నా ప్రజల కోసం మంచి చేసే మనస్తత్వం మాత్రం లేదని అన్నారు. శిల్పా సేవాసమితి సేవలను కక్షపూరితంగా అడ్డుకొని టెక్కె మార్కెట్ యార్డు కాంప్లెక్స్ నుండి శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ ను, రైతు సహకార్, మహిళా బ్యాంక్ ను ఖాళీ చేయించారని, అయితే అక్కడ ఏ ఒక్క దుకాణంలో నేటికీ వ్యాపారాలు చేయడం లేదని ఇది ప్రజలు గమనించాలన్నారు. మంచి చేసే సంస్థలను నడవనివ్వాలని హితవుపలికారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ నుండి రుణాలు పొందిన మహిళలు వ్యాపారాలు చేపట్టి దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అలాగే కొత్త ఆలోచనలతో వ్యాపారాలు చేయాలని ఆసక్తి, ఉత్సాహం ఉన్న వారికి శిక్షణ అందించే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనే జర్ హరిలీల, మహిళలు పాల్గొన్నారు.

## యానాది కాలనీలో నీటి సమస్య పరిష్కారం



**శిరివెళ్ల : (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో గల యానాది కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు ఈవో నాగమణి తెలిపారు. గత పది రోజులుగా బోరు మరమ్మతులకు గురై నీటి ఎద్దడి సమస్య తలెత్తినట్లు కాలనీ ప్రజలు ఈవో గారికి ఫిర్యాదు చేయడంతో స్పందించి మరమ్మత్తులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో నీటి కోసం 40వ జాతీయ రహదారి దాటుకుని వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందికరంగా ప్రాణాపాయంగా నెలకొని ఉండడంతో నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఎస్సీ కాలనీలో సర్వీస్ రోడ్లు లేకపోవడం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి లేకపోవడం వల్ల రాయలసీమ ఎక్స్ప్రెస్ హైవే ను దాటుకొని వెళ్లి నీరు తెచ్చుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. సకాలంలో స్పందించి నీటి ఎద్దడి సమస్య తీర్చినందుకు ఈవో నాగమణి గారికి కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా నూతన షాదీఖానాను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య టిడిపి నేత మండ్రా



**నందికొట్కూరు సెప్టెంబర్ 10( నంది పత్రిక )** ఆత్మకూరు రోడ్డులో రూ.1.32 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన షాదీఖానాను గురువారం నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి మరియు నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ షాదీఖానా నిర్మాణంతో పట్టణంలోని ముస్లిం మైనారిటీ ప్రజలకు వివాహాలు, శుభకార్యాలు నిర్వహించుకునేందుకు మెరుగైన సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గజమాలతో సన్మానించిన రబ్బని బ్రదర్స్ : షాదీఖాన ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మండ్రా శివానందరెడ్డిలను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ లు శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు. అనంతరం సహకార సొసైటీ చైర్మన్ ముర్తు జావలి తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్రా శివానందరెడ్డి లను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి, డిఈ నాసిర్, ఏఈ దినేష్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి, టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి,జామిల్,సురేంద్ర, ప్రాతకోట రమేష్, రజిని కుమార్ రెడ్డి, ఆర్ట్ శ్రీను , గని భాష, భరత్ రెడ్డి, సౌదీ చాంద్ భాషా, కళాకర్ బొల్లెద్దుల రాజన్న, నిమ్మకాయల రాజు, సన్నీ (రాజ్ కుమార్) కూటమి నాయకులు కార్యకర్తలు పట్టణ నాయకులు మైనార్టీ నాయకులు ప్రజలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయండి.

**కమిషనర్ ఎం.జయకృష్ణ.**



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక** తిరుపతి నగరంలో ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులను మరింత వేగంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న, చేయాల్సిన అభివృద్ధి పనులపై అన్ని విభాగాల అధికారులతో గురువారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న ముఖ్యమంత్రి తిరుపతి పర్యటన ఉందని తెలిపారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం మార్గాలు, అభివృద్ధి పనుల పై అన్ని విభాగాల అధికారులు జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. పారిశుధ్య పనులను నగరంలో మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. ఎక్కడా కూడా భూగర్భ డ్రైనేజి సమస్యలు రాకుండా, కాలువల్లోనూ చెత్త, మట్టి తదితరాలను తొలగించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో ఎల్నినో ప్రభావం వలన నీటిసమస్య రాకుండా ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరపాలక సంస్థలో ఆదాయ, వ్యయాలు పక్కాగా పరిశీలించి, ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నగరపాలక సంస్థ భూముల పరిరక్షణ, ప్రచారం మాధ్యమాల, పన్నుల వసూళ్లు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. నగరంలో భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా తరలించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జి.ఎం.చంద్రమౌళి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసీపీలు పార్వతి ప్రియ, మూర్తి, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, హార్టికల్చర్ ఏడి హరికృష్ణ, సిఎంఎం లు కృష్ణవేణి, సోమసుందరం, సర్వేయర్ గురువారెడ్డి, మేనేజర్ హాసీమ్, ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్జి స్కూల్ విద్యార్థులు

**రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ కు ఖ్యాతి తేవాలి.. డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి**

**నంద్యాల సిటీ బ్యూరో సెపెంబర్ 10 ( నంది పత్రిక )** జిల్లా స్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన మమత, సాయి కిరణ్, నమృత్, సాయి, ఎంపికవ్వగా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు తరపున ఇంటర్నేషనల్ కు చెందిన విద్యార్థులు మమత, సాయి కిరణ్, నమృత్, సాయి పాల్గొన్నారన్నారు. జిల్లా స్థాయిలో సత్తా చాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. మార్కాపురం జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు ఎంపికై గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ కు ఖ్యాతి తేవాలని క్రీడాకారులకు సూచించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలి...!






## సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి డీఎంహెచ్ఓ డా. యుగంధర్

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక:** ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యుగంధర్ సూచించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఎల్‌డీ కంప్యూటర్ సిబ్బందితో డా. యుగంధర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య సిబ్బందికి సంబంధించిన అన్ని వివరాలను సేవా నమోదు పుస్తకంలో (ఎస్ఆర్) తప్పనిసరిగా ధ్రువీకరించి నమోదు చేయాలని ఆదేశించారు.తమ పరిధిలో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి సంబంధించిన ప్రతి అంశాన్ని సేవా నమోదు పుస్తకంలో సక్రమంగా పొందుపరచాలని తెలిపారు. వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్లు పరస్పర సమన్వయంతో పనిచేసి పరిపాలనా సంబంధిత సమస్యలకు తావులేకుండా చూడాలన్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ అధికారి విజయ భాస్కర్ మాట్లాడుతూ.. సేవా నమోదు పుస్తకాలను భౌతికంగా నిర్వహించడంతో పాటు నిధి పోర్టల్‌లో ఎలక్ట్రానిక్ సేవా నమోదు పుస్తకాలను ఈ నెల 30వ తేదీలోగా తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని తెలిపారు. వైద్య సిబ్బందికి సంబంధించిన ప్రతి అంశాన్ని ఎస్ఆర్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సమాచారాన్ని ఈ–ఆఫీస్ ద్వారానే పంపించాలని స్పష్టం చేశారు.జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. ప్రవీణ్ మాట్లాడుతూ.. హెచ్‌పీవీ టీకాతో పాటు ఇతర వ్యాధి నిరోధక టీకాలను నిర్ణీత సమయంలో వేయించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.అనంతరం సెప్టెంబర్ 11 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న ఎల్‌సీడీసీ సర్వేకు సంబంధించిన పోస్టర్లను డీఎంహెచ్ఓ డా. యుగంధర్ ఆవిష్కరించారు. సర్వేను సమర్థవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎల్ఏటీఓ డా. రవి బాబు, డీఐఓ డా. ప్రవీణ్, పీఓ ఎన్‌సీడీ/ఆర్‌బీఎస్‌కే డా. ఆరిఫుల్లా, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఎల్‌డీ కంప్యూటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐద్య అగ్రి క్రాప్ పురుగుమందు తయారీ కేంద్రం తనిఖీ..

### జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు



**జూపాడుబంగ్లా,సెప్టెంబర్: 10( నంది పత్రిక)** మండలంలోని తంగడంచ సమీపంలో ఏపీఐఐసీ భూముల్లో ఏర్పాటుచేసిన ఐద్య అగ్రి క్రాఫ్ పురుగుమందుల తయారీ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, డిడిఓ గంగాధర్ రావు, ఏడిఏ గిరీష్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. కంపెనీ తయారు చేస్తున్న పురుగుమందు, ల్యాబ్, రికార్డుల పనితీరును పరిశీలించారు. అందులో పనిచేస్తున్న కార్మికులకు అవసరమైన సౌకర్యాలు, వసతి, వైద్య సౌకర్యము తదితర వాటిని కంపెనీ పదినిధులతో అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఐద్య అగ్రి కంపెనీలో124 రకాల పురుగుమందులు తయారు చేసుకోవడానికి కేంద్ర అనుమతులు ఉన్నాయని, ప్రస్తుతం 24 రకాల పురుగు మందు నివారణ, తెగుళ్ల నివారణ, కలుపు నివారణకు, గడ్డి మందు తయారు చేస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయగా కొన్ని నిబంధనలు పాటించడం లేదని సిబ్బందిపై ఆగ్రం వ్యక్తం చేశారు. కంపెనీ చుట్టూ పచ్చని చెట్లు పెంచాలని, తయారు చేసే కొన్ని మందులకు విరుగుడు తయారు చేయడం లేదని అన్నారు. కార్మికుల కోసం స్విఫ్ట్ గది, ప్రథమ చికిత్స విభాగం, వైద్య సిబ్బంది లేరని అన్నారు. తయారు చేసే మందులకు సంబంధించి రికార్డులు సక్రమముగా అమలు చేయడం లేదని అన్నారు. మరోసారి వచ్చిన సమయంలో నిబంధనలన్నీ పాటించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పనిసరిగా ఇక్కడ పనిచేస్తున్న కార్మికులకు ప్రథమ చికిత్స గదిని ఏర్పాటు చేసి వైద్యులచే పరీక్షలు చేయించాలని సూచించారు. తయారు చేస్తున్న మందుల శాంపిల్స్ ను సేకరించారు. ఈ కార్యక్రమంలో డిడిఓ గంగాధర్ రావు, టెక్నికల్ ఏవో ఆయుబ్ భాష, ఎడి గిరీష్, ఏవో కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## గర్భవతులు బాలింతలు తల్లులకు పోషణ పై అవగాహన కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 10 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలం చింతకొమ్మదిన్నె గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు బాలింతలు తల్లులకు పోషణ పై అవగాహన నిర్వహించడం జరిగింది గురువారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పార్వతి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ మహిళలు గర్భవతిగా ఉన్నప్పటినుంటే చిరుధాన్యాలు తినడం వలన పుట్టబోయే బిడ్డకు ప్రోటీన్ లోపం లేకుండా ఉంటుందని ముఖ్యంగా మునగాకులో ప్రోటీన్ అధికంగా ఉంటుంది మిల్ మేకర్ లో కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది తక్కువ ఖర్చులో ఎక్కువ లాభం ఎక్కువ పోషకాలు అందాలంటే మిల్ మేకర్ చాలా మంచిది పిల్లలు కూడా అన్నంలో ఉడికించి పెట్టితే చాలా ఇష్టంగా తింటారు మాంసం తినని పిల్లలు ఎవరైనా ఉంటే వారికి మిల్ మేకర్ పెట్టడం మంచిగా ఉన్నారు అలాగే ప్రతిరోజు మనం తినే ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని పిల్లలు కూడా ప్రతిరోజు ఒకే రకమైన ఆహారం కాకుండా రోజు ఆహారంలో అన్ని రుతులకు తగినట్లు పదార్థాలు వండి తల్లులు ఎంతో ఓపికతో ఆహారం తినిపించాలన్నారు రోజు ఒకే ఆహారం తినాలంటే పిల్లలు కూడా ఇష్టంగా తినరని చాలామంది తల్లులు మా పిల్లలు ఆహారం సరిగా తినరు అని అంటున్నారని అందుకు ఒకే ఆహారం ఆహారంలో వైవిధ్యత కచ్చితంగా ఉండాలని ఆహార పదార్థాలు చిన్నతనం నుండే అలవాటు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వివరించారు ఈ కార్యక్రమంలో ఆశ శశికళ అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి తల్లులు పాల్గొన్నారు

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

### ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని



**మహానంది సెప్టెంబర్ 10 (నంది పత్రిక):–** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన చివరి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ..అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి సమన్వయంతో మండలంలోని సమస్యలను పరిష్కరించాలన్నారు.జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు గంగకు నీరు విడుదల అయి నాలుగు రోజులు అవుతున్న మండలంలోని తమ్మడపల్లె, బొల్లవరం గ్రామంలోని చెరువులకు అధికారులు నీటిని నింపకపోవడం చాలా బాధాకరం అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువుల నింపేలా చూడాలన్నారు.మండలంలో జడ్పీ నిధుల కింద తన పదవి కాలంలో కోటి 80 లక్షలు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.ముఖ్యంగా మండలంలో తాగునీరు సౌకర్యాలు,అంగన్వాడి కేంద్రాలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్‌లో మహానంది మండలంలో 19 వేల ఎకరాల సాగు విస్తీర్ణం ఉండగా.. ప్రస్తుతం 16 వేలు ఉందన్నారు వీటిలో 6,800 ఎకరాల వరి, 5,500 ఎకరాల అరటి, మిగిలిన విస్తీర్ణంలో పసుపు, మొక్కజొన్న ఉన్నాయన్నారు.ఎల్‌నినో కారణంగా వర్షాలు లేకపోవడంతో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు వేసుకోవాలన్నారు. మినుము, ఇతర తక్కువ కాల వ్యవధి పంటలు మంచి ఫలితాలు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కోతలు ఇలాగే ఉండే పరిస్థితి ఉందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో విద్యుత్ ఉత్పత్తి తగ్గిందన్నారు.వచ్చే వేసవి కాలం వరకు కోతలు ఉండే అవకాశం ఉందన్నారు.మండల ప్రజలు పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరారు. ఆర్డబ్ల్యూ ఎస్ ఈ పవన్ కుమార్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక తాగునీటికి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా ఉన్న నీటినే సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశం అనంతరం ఎంపీపీ,ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుండడంతో మహానంది మండలం సర్వసభ్య సమావేశం చివరిది కావడంతో ప్రజాప్రతినిధులను సన్మానించారు.ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, జడ్పీటీసీ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీలను ఘనంగా సన్మానించి,వారి సేవలను కొనియాడారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎంపీపీ,జడ్పీటీసీలను సన్మానించి, జ్ఞాపికలను అందించారు.ఇటీవల మృతి చెందిన ఐసీడీఎస్ సూపర్వైజర్ కవితకు నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో రామసుబ్బయ్య, డిప్యూటీ ఎంపీడీవోలు భార్గవి లత, సంజీవ కుమార్, ఏపీవో మల్లికార్జున, పంచాయతీ అభివృద్ధి అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## ప్రజలే టిడిపిని చిత్తుచిత్తుగా ఓడిస్తారు : డాక్టర్ సుధీర్ ధార.

### ప్రజా సమస్యలను గాలికొదిలిన ప్రభుత్వం

### విద్యుత్ కోతలు, సాగునీరు, రోడ్లు, డీఎస్సీపై డాక్టర్ దార సుధీర్ ధ్వజం.




**నందికొట్కూరు సెప్టెంబర్ 10(నంది పత్రిక )** నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే చిత్తుచిత్తుగా ఓడించి టిడిపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని వైసీపీ నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దార సుధీర్ పేర్కొన్నారు . గురువారం సాయంత్రం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన విద్యుత్, సాగునీరు, రహదారులు, డీఎస్సీ, పారిశుధ్య సమస్యలపై ప్రభుత్వ తీరును ఎండగట్టారు.గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ కోతలు విధిస్తుండటంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నియోజకవర్గ పరిధిలో 12 ఎత్తిపోతల పథకాలు ఉన్నప్పటికీ వాటి అభివృద్ధి, నిర్వహణపై ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని ఇరిగేషన్ ప్రాజెక్టుల్లోకి నింపితే రైతులకు సాగునీరు అందించి వ్యవసాయానికి ఎంతో మేలు చేయవచ్చని పేర్కొన్నారు.

**ఎనిమిది నెలలుగా రహదారి పనులు** పగిద్యాలనందికొట్కూరు రహదారి పనులు ప్రారంభించి ఎనిమిది నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. రహదారి పనులను వెంటనే పూర్తి చేసి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. అలగనూరు రిజర్వాయర్ పనులపైనా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

**రెండు రోజుల్లో డంప్‌యార్డు ఖాళీ చేయాలి** నందికొట్కూరు పట్టణంలోని డంప్‌యార్డు సమస్యపై డాక్టర్ సుధీర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డంప్‌యార్డు కారణంగా ఆరు కాలనీల ప్రజలు దుర్వాసన, పారిశుధ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డంప్‌యార్డు, షాదీఖానా సమస్యలను గతంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. అనంతరం స్థానికులతో కలిసి డంప్‌యార్డును పరిశీలించిన ఆయన.. రెండు రోజుల్లో డంప్‌యార్డును పూర్తిగా ఖాళీ చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

**ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకుంటాం.** రానున్న పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే సరైన అభ్యర్థులను బరిలోకి దించి అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని డాక్టర్ దార సుధీర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైసీపీ తరఫున తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



## 8వజిల్లా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న భీమవరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక** అమరావతి సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సు తొలిరోజు సమావేశంలో భీమవరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సమావేశంలో 7వ కలెక్టర్ల సదస్సు నిర్ణయాల అమలుపై చర్యల నివేదికపై సమీక్ష జరిగింది. అదేవిధంగా ప్రజలు మెచ్చే సుపరిపాలన, నాయకత్వంలో కొత్త ఆలోచన.. పాలనలో సరికొత్త వేగం, జిల్లాలు, నియోజకవర్గాల వారీగా ప్రాధాన్య అంశాలు, తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు, పనితీరులో పోటీతత్వం, అవకాశాలు, వనరుల సద్వినియోగం, పెట్టుబడుల గ్రౌండింగ్, డిజిటల్ కనెక్టివిటీ, అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్లు తదితరాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

## శ్రీశైలం దేవస్థానంలోపరోక్షసేవగా బయలువీరభద్రస్వామివారి విశేషపూజ



**శ్రీశైలం సెప్టెంబర్ 10(నంది పత్రిక)** ( 10.09.2026) ఉదయానికి అమావాస్య ఘడియలు రావడంతో శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామి వారికి దేవస్థానం విశేషపూజలను నిర్వహిస్తున్నది. ఈ సాయంకాలం పూజాదికాలు నిర్వహించబడుతాయి ప్రతీ మంగళవారం, అమావాస్య రోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది. కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం కల్పించబడింది. కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది. ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, సర్వకార్యాను కూలత లభిస్తుందని, అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు. కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 83339 01351 / 52 / 53 / లను సంప్రదించవచ్చును

## పొలాల్లో జోరుగా సాగునీరు..

### ఎస్సీ కాలనీ వైపు అందని చుక్క నీరు.

### నీరు వదిలారు పర్యవేక్షణ మరిచారు

**శిరివెళ్ల 16 వ లాక్.:(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కేసీ కెనాల్ 16 వ లాకు నుండి నీరు వదిలి త్రాగునీటి అవసరాలకు ఉపయోగించుకోవాలని నీటిని వదిలిన అధికారులు పర్యవేక్షణ మరిచిపోవడంతో కొందరు సాగునీటికి ఉపయోగించుకుంటూ నీటిని యదేచ్ఛగా వృధా చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందినటువంటి ఎస్సీ కాలనీ వైపు చుక్క నీరు వెళ్లకుండా పొలాల్లో ఇష్టానుసారంగా నింపుకొని వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిని వదిలిన అధికారులు కన్నెత్తైనా చూడకపోవడంతో నీరు ఎక్కడికి వెళుతున్నది ఎలా వెళుతున్నది ఎక్కడ వృధాగా వెళుతున్నాయి అని ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలు కాలనీలు ఏరియాలు దగా పడుతున్నట్లు పేర్కొంటున్నారు.16వ లాకు నుండి వస్తున్న నీటిని కుంటలు కాలువలు నింపినప్పటికీ వృధా చేయడం పట్ల కోటపాడు వీరారెడ్డి పల్లె కొన్ని గ్రామాల రైతులు నుండి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



# మైలవరం నియోజకవర్గంలో పేదల వైద్యానికి రూ.25.19 కోట్ల ఆర్థిక సాయం.





**-ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వెల్లడి.**

**1,957 మందికి రూ.11.71 కోట్ల సీఎంఆర్ఎఫ్ రీయింబర్స్‌మెంట్ చెక్కులు.**

**744 మందికి రూ.13.48 కోట్ల ఎల్.ఓ.సిలు.**

విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మైలవరం నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.25.19 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించినట్లు మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణ ప్రసాదు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద 1,957 మందికి రూ.11,71,00,811 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా చికిత్స కోసం ఇప్పటికే ఖర్చు చేసిన మొత్తానికి సంబంధించి 744 మందికి రూ.13,48,25,986 విలువైన ఎల్.ఓ.సిలు చెల్లించినట్లు వెల్లడించారు.ఈ రెండు విభాగాల్లో కలిపి ఇప్పటివరకు రూ.25,19,26,797 మేర ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎల్.ఓ.సీలు, సీఎంఆర్ఎఫ్ రీయింబర్స్‌మెంట్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ.. పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారాన్ని తగ్గిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మైలవరం నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. మైలవరం నియోజకవర్గానికి ఈ స్థాయిలో ఆర్థిక సహాయం అందుతున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను” అని వసంత వెంకట కృష్ణ ప్రసాదు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలిచేందుకు కృషి చేస్తున్నామని, అవసరమైన సందర్భాల్లో సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించి తగిన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు పేదల వైద్యసేవల నిమిత్తం రూ.25.19 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం అందడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య భరోసాకు నిదర్శనమని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు.



# శాంతియుతంగా, సోదర భావంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి..

**ఎస్పై కే మల్లికార్జున**

**జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు**



జూపాడుబంగ్లా, సెప్టెంబర్ :10: (నంది పత్రిక) గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్పై కే.మల్లికార్జున అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు గణేష్ మండపాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పై కే మల్లికార్జున మాట్లాడుతూ.... మండలంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకునే వారు ఆన్లైన్లో పోలీస్ విభాగం ద్వారా అనుమతి పొందాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు, ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బందికి మండపాల కమిటీ సభ్యులు సహకారం అందించాలన్నారు. నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపాలలో పాయింట్ పుస్తకము ఏర్పాటు చేసుకోవాలి. పోలీస్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకము చేస్తారని తెలిపారు. సిబ్బందికి మండపాల కమిటీ సభ్యులు సహకారం అందించాలన్నారు. భక్తి భావంతో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో పెట్టుకొని భక్తుల కోసం క్యూ లైన్లను ఏర్పాటు చేయడంతో వాలంటీర్లను నియమించాలని తెలిపారు. ముఖ్యముగా సామరస్య, శాంతియుత వాతావరణం లో వేడుకలు జరుపుకోవాలని, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ముందస్తుగా మండపాల వద్ద ఇసుక బస్తాలు, నీళ్లు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మండపాల వద్ద డాన్సులు చేయడం అసంఘిక కార్యక్రమాలు మధ్యము సేవించడం లాంటి పనులు చేయరాదని, వినాయక మండలి సభ్యులు వాలంటీర్లు మండపాల వద్ద క్రమశిక్షణ పాటిస్తూ భక్తులకు మహిళలకు చిన్నారులకు వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని విగ్రహ నిమజ్జనం సమయంలో పోలీసుల వారు సూచించిన మార్గాలు సమయాలను నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఊరేగింపు సమయంలో ప్రజలకు అంతరాయం కలగకుండా, వాహనాలపై అధిక సంఖ్యలో వ్యక్తులను ఎక్కించకుండా జాగ్రత్త తీసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన,కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక చవితి సందర్భంగా డీజేలకు అనుమతి లేదని వెల్లడించారు.

# ప్రజా సేవకులుగా పనిచేద్దాం రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములవుదాం






**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం అమరావతి నుండి**

భీమవరం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక

ప్రజల కోసం అంకితభావంతో, ఎలాంటి ఈగోలు లేకుండా పనిచేసి ప్రజా సేవకులుగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు పిలుపునిచ్చారు. సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేస్తూనే, ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.అమరావతిలో నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం చేశారు. గత 7వ కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాలు, నిర్దేశించిన లక్ష్యాలపై సమీక్ష చేసుకుని మరింత వేగంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈసారి కలెక్టర్ల సదస్సులో లీడర్‌షిప్ అంశంపై ప్రత్యేకంగా చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా గత 27 నెలల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రూ.1.40 లక్షల కోట్లను సంక్షేమానికి, రూ.1.50 లక్షల కోట్లను అభివృద్ధికి ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ‘రాయలసీమ రైజింగ్’, ‘కోస్తాంధ్ర భవిష్యత్‌కు కొత్త పుంతలు’, ‘ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు’ వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు.హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్1, పోలవరం ఎడమ కాలువ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి కీలక ప్రాజెక్టులను పూర్తి చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డును పూర్తి చేసి రాజధానిని గుంటూరు, విజయవాడ నగరాలతో అనుసంధానం చేశామని తెలిపారు. రాష్ట్రంలో నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, భౌగోళిక అసమానతల కారణంగా నీటి కొరత ఎదుర్కొంటున్న ప్రాంతాలకు సమర్థవంతంగా నీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. గోదావరికావేరి మహానదిగంగా నదులను అనుసంధానం చేసి వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేయగలిగితే దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. నీటి సంరక్షణ, భద్రత కోసం చేస్తున్న కృషిని గుర్తించి తనను ‘వాటర్‌మ్యాన్’గా అభివర్ణించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి 36 ప్రాజెక్టులను చేపట్టేందుకు క్యాలెండర్‌ను రూపొందించామని, నిర్దేశించిన గడువులోగా వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో పాటు అధికారులు అందించిన తోడ్పాటుతో రాష్ట్రంలో పలు విజయాలను సాధించగలిగామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటివరకు సాధించిన విజయాలు ఒక్కరి వల్ల మాత్రమే సాధ్యమైనవి కావని, మంత్రులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సమష్టి కృషితోనే సాధ్యమయ్యాయని అన్నారు.ఇది ఎవరి వ్యక్తిగత విజయం కాదు.. టీమ్ సక్సెస్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుండి నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్లు సదస్సు లో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, జిల్లా సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ టి. మోహన్ రాజు, పి జి ఆర్ ఎస్ ప్రత్యేక అధికారి వై దోసిరెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి బి. పిచ్చియ్య, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి. శ్రీ లక్ష్మీ, సి పి ఓ కె. శివ పార్వతి, జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారి ఎ. వెంకట లక్ష్మీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎన్ వి అరుణా కుమారి, జిల్లా వెన్నుకుబడిన తరగతుల సంక్షేమ అధికారి ఏ వి సూరిబాబు,జిల్లా హ్యాండ్ లూమ్ అధికారి.అప్పారావు, పరిశ్రమల శాఖ అధికారి యు. మంగపతి, జిల్లాసహకార శాఖ అధికారి మురళి కృష్ణ, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ. వెంకట అప్పారావు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# కరెంటు కోతలపై భగ్గుమంటున్న మహిళలు



మహానంది, సెప్టెంబర్ 10 (నంది పత్రిక):- మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సౌందర్య గ్రామ ఐక్య సంఘం పొదుపు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజులుగా లోడ్ రిలీఫ్ పేరుతో కరెంటు కోతలు విధించడంతో ఉక్క పోత దోమలతో అల్లాడి పోతున్నామని వాపోతున్నారు.ఎప్పుడు కరెంటు ఉంటుందో ఎప్పుడు ఆగిపోతుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో తల్లడిల్లుతున్నమన్నారు. కరెంటు లేక ఫ్యాన్లు పనిచేయక పెద్దలు, పిల్లలు అల్లాడిపోతున్నారు. ఎడాపెడా విద్యుత్ కోతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నామన్నారు. రాత్రి వేళల్లో వంటలు వండుకోలేక, అత్యవసర మీటింగ్లు పెట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దోమల దాడితో రోగాలు ప్రభలుతాయని ఆందోళన చెందుతున్నారు. ఉదయం పనికి వెళ్లి సాయంత్రం వచ్చి తేజ తీర్థమనిసరికి కరెంటు లేకపోవడంతో అవస్థలు పడుతున్నామన్నారు.కరెంట్ ఎప్పుడు పోతుందో.. ఎప్పుడు వస్తుందో తెలియక పడిగాపులు కాస్తున్నామని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు కరెంటు కోతలు ఉదయం పూట పెట్టుకోవాలని కోరుతున్నారు.

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయనున్న గోళ్ళ రాజేష్.

**52 వార్డుల్లో ఉచితంగా విగ్రహాలు పంపిణీ.**

**శనివారం అన్ని వార్డుల్లో విగ్రహాలు పంపిణీ.**

నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 10 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణంలో వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని ప్రముఖ సామాజిక వేత్త గోళ్ళ రాజేష్ ఉచితంగా మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నారు.నంద్యాల పట్టణం లోని 52 వార్డుల్లో కొన్ని వేల మట్టి విగ్రహాలు పంపిణీ శనివారం ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది.పర్యావరణం పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలు వాడేవిధంగా ప్రజలకు ఉచిత విగ్రహాలు పంపిణీకి సిద్ధం చేశారు.వర్షాభావ పరిస్థితుల్లో ప్రస్తుతం చిన్న చెరువులో నీటి మట్టం వచ్చినా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నిమజ్జనం చేయడంతో పూడికలు పెరిగిపోవడం,వాతావరణం కాలుష్యం అవుతున్న విషయం విదితమే.వినాయక చవితి పండుగ ముందు ఉన్నతా ది కారులు,నేతలు సైతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు పర్యావరణ పరిరక్షణ ద్యేయంగా మట్టి విగ్రహాలు మాత్రమే నిమజ్జనం చేయాలని ప్రచార ఆర్భాటం తప్ప ఆచరణలో విఫలం అయ్యారు.ప్రస్తుతం నంద్యాలలో ఎక్కడ చూసినా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు విక్రయాలు నిర్వహిస్తున్నారు.పండుగకు ముందే కొన్ని నెలల నుంచే విగ్రహాలు తయారు చేసేసామయంలోనే అనుమతులు ఇవ్వకుండా తయారు చేసేవారికి ముందస్తు హెచ్చరికలు ఇస్తే తయారు చేసే ధైర్యం ఉండదని ప్రజలు పేర్కొంటున్నారు.ప్రతి ఏటా అధికారులు చెప్పడం,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు మాత్రమే నిమజ్జనం చేస్తున్నారు.గతంలో 6 నుంచి 8 అడుగుల వరకు మట్టి విగ్రహాలే తయారు చేసేవారు.ఇప్పుడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు మాత్రమే తయారు చేస్తున్నారు.ప్రతి ఏటా విగ్రహాలు తయారు దాడులు చేస్తున్నారు అంటే లోపాయికారి ఒప్పందాలు కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు.చిన్న,చిన్న విగ్రహాలు సైతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు తయారు చేస్తుండడంతో గోళ్ళ రాజేష్ తన వంతుగా పర్యావరణ పరిరక్షణకు అధికారులు పట్టించుకోకపోయినా ఉడతా భక్తిగా మట్టి విగ్రహాలు ఉచితంగా పంపించి చేసేందుకు సిద్ధం కావడంతో ఎవరూ చేయలేని పని చేస్తుండడంతో హర్షిస్తున్నారు.ప్రజలకు,అన్ని వర్గాలకు సేవ చేస్తున్న గోళ్ళ రాజేష్ టీమ్ కు మున్సిపల్ ఎన్నికల్లో వారి అభ్యర్థులను గెలిపిస్తే నంద్యాల మరింత అభివృద్ధి చెందుతుంది.నంద్యాలలో గత 30 ఏళ్ళుగా దాదాపు 6 సార్లు మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఏ మేర అభివృద్ధి చేశారో అందరికీ తెలిసిందే.ఎన్నికల్లో అందరికీ ఓట్లు వేసి గెలిపించిన నంద్యాల ప్రజలు నంద్యాల చరిత్రను సృష్టించారు.ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో సైతం గోళ్ళ రాజేష్ టీమ్ సభ్యులను గెలిపించి మరో సారి నంద్యాల ప్రజలు చరిత్ర సృష్టిస్తారని ఆశిద్దాం.



# నందిగామలో ఈ నెల 11న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం

**నందిగామ నియోజకవర్గ ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి - జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

విజయవాడ: బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక, ఒక నెల – ఒక నియోజకవర్గశీ – నాలుగు పర్యటనలు“ కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సెప్టెంబర్ 11వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. నందిగామ మధిరరోడ్డులోని ఆర్.ఎస్ గార్డెన్స్ నందు ఉదయం 10.00 గంటల నుంచి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి అధికారులు అర్జీలను స్వీకరించ నున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నారని కలెక్టర్ తెలిపారు. నందిగామ నియోజకవర్గ ప్రజలు ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ కోరారు..



# వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి





## గంజాయి సేవిస్తే కఠిన శిక్షలు తప్పవు

### 14వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

### డివిజన్‌లో జీవనోపాధికి రూ.25 వేలు విలువ చేసే బడ్డీకొట్టును అందచేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వినూత్నంగా ఆలోచించి ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్ విధానాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో వినియోగించుకుని వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.

గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్‌లోని ఎన్ఎస్ఎం స్కూల్ వెనుక ఉన్న వినాయక విహార్ అపార్ట్‌మెంట్ దగ్గర జీవనోపాధి నిమిత్తం సకలమూడి రాజేశ్వరికి రూ.25 వేలు విలువ చేసే బడ్డి కొట్టును ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి ఆమెకు ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ అంబేడ్కర్ నగర్‌లో పర్యటించి అనేక సమస్యలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో దేవాదాయ శాఖకు చెందిన ఏడు ఎకరాల భూమి ఉందని, యువకులు ఈ ప్రాంతంలో చేరి గంజాయి సేవిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని తాను పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళానని వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టంగా చెప్పానన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో గంజాయిని పండించి, విక్రయించేవారని, తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎకరం స్థలంలో కూడా గంజాయి సాగు చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. కాని పొరుగు రాష్ట్రాల నుంచి గంజాయిని కొంత మంది యువకులు రహస్యంగా తీసుకువస్తున్నారని అన్నారు. గంజాయి తాగి స్థానికంగా ఏమైనా ఇబ్బందులు సృష్టిస్తే, అదే వారికి ఆఖరి రోజు అవుతుందన్నారు. ఈ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు తాను చర్యలు తీసుకుంటానని చెప్పారు. పెన్షన్ దరఖాస్తు చేసుకునేందుకు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని కొంత మంది తనకు చెప్పారని కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ దృష్టికి ఈ విషయాలను తీసుకువెళ్ళి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. అదే విధంగా డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు తనకు తెలియజేశారని ఇంటి ముందు ఉన్న డ్రైయిన్‌ను పూడ్చి అరుగులు, ఇతర నిర్మాణాలు చేయడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఫోటో తీసి తనకు వాట్సాప్ చేయడం ద్వారా వెంటనే ఆ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యను తెలియజేసిన 24 గంటల వ్యవధిలో పరిష్కారం చేస్తామన్నారు. వాట్సాప్ గవర్నెన్ అనే వినూత్న విధానాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ఏర్పాటు చేశారని, ఈ విధంగా ఎన్నో సమస్యలు పరిష్కరించామన్నారు. రాధారపు యల్లబాబు మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేదలకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో ఇస్త్రీ పెట్టెలు, బడ్డీకొట్లు, తోపుడు బండ్లు అందచేస్తున్నారన్నారు. బిజేపీ నాయకుడు పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ డివిజన్‌లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్వయంగా పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకున్నారని చెప్పారు. నివాసాల మధ్య ఉన్న దేవాదాయ శాఖకు చెందిన ఖాళీ స్థలంలో యువకులు గంజాయి సేవించి గలాటా సృష్టిస్తున్నారని స్థానికులు తెలియజేయడంతో వెంటనే ఆయన అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణ రమేష్, కిలారు శ్రావణి, గరికపాటి బద్రి, డాంగేకుమారి, యడ్లపల్లి నాగరాజు, అనుముల కృష్ణారావు, రేపాకుల ప్రసాద్, షేక్ ఫాతిమా, కర్ణ కోటేశ్వరరావ, చిట్టా నిర్మల, వెంకట్రావ్, కొండల నాయుడు, గళ్ళా రవి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడి రహిత జీవనమే సంపూర్ణ ఆరోగ్యం

### విజయవంతంగా మానసిక ఆరోగ్య అవగాహన, శిక్షణ కార్యక్రమం



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక** నేటి సమాజంలో తీవ్రమవుతున్న మానసిక ఒత్తిళ్లను జయించడానికి ప్రణాళికాబద్ధమైన జీవనశైలి, సమయపాలన అత్యంత అవసరమని ప్రముఖ మానసిక నిపుణులు అభిప్రాయపడ్డారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికార యంత్రాంగం మానవ అభివృద్ధి సెల్ ఆధ్వర్యంలో ఆకర్ష ఫౌండేషన్ భాగస్వామ్యంతో జరిగిన స్ట్రెస్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో స్వర్ణ వార్డు కార్యదర్శులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్త నవితాశ్రీ.. దాదాపు 25 నిమిషాల పాటు 'జాకబ్సన్ రిలాక్సేషన్', 'హిప్నోటిక్ రిలాక్సేషన్', యోగా, ధ్యాన విధానాలపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. సమయపాలన పాటిస్తే ఒత్తిడి లేకుండా పనిసామర్థ్యాన్ని మరింత పెంచుకోవచ్చని ఆమె సూచించారు. కార్యక్రమానంతరం మానసిక ఆరోగ్య రంగానికి నవితాశ్రీ అందిస్తున్న సేవలకు గాను డాక్టర్ గర్రే శంకరరావు, డాక్టర్ టి.ఎస్. రావు, జగదీష్, నోడల్ ఆఫీసర్ జి. జ్యోతి ఆమెను సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఫించను అందిస్తాం

### అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఫించన్ కోసం దరఖాస్తు చేసుకోండి

### 6వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక** ప్రభుత్వం నిర్ధేశించిన అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరూ ఫింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్‌లోని బ్రహ్మానందరెడ్డి నగర్‌లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయన కార్పోరేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఫించన్ల పంపిణీ పథకాన్ని అమలుచేస్తోందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదిన లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి ఫించన్లు అందచేస్తున్నామని, ఇది ప్రజా సంక్షేమ పథకాల అమలుపై తమ కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులకు చిన్నపాటి కారణాలను చూపించి ఫించన్లు రద్దు చేశారని చెప్పారు. నిజమైన లబ్ధిదారులకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశీలించి వారికి ఫించన్లు అందచేస్తున్నామన్నారు. ఇప్పుడు మళ్ళీ ఫించన్ల కోసం నూతనంగా దరఖాస్తు చేసుకోడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి అవకాశం కల్పించారని చెప్పారు. అన్ని అర్హతలు ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటే ప్రతి నెల 1వ తేదిన సచివాలయ సిబ్బంది ఇళ్ళకు వచ్చి ఫించన్ డబ్బులు అందచేస్తారన్నారు. ఫింఛన్ దరఖాస్తుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాల్సిందిగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. ఈ కార్యక్రమములో పార్టీ నాయకులు పడాల గంగాధర్, వడ్డి సుబ్బారావు, వి.కేశవ్, పడాల నాగు, సీరా ప్రసాద్, ఆర్.రాము, కండుబోతు దుర్గారావు, గోపి, పి.రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్‌తో డ్రైవింగ్.. హెల్మెట్‌తో ప్రయాణం.. సురక్షితంగా ఇంటికి చేరాలి





## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్.

**కైకలూరు, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక:** డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, సరైన అనుభవం లేకుండా వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని ఆయన సూచించారు. కైకలూరు మండలంలోని కైకలూరు సీతారామ కళ్యాణ మండపంలో గురువారం పోలీస్ మరియు రవాణా శాఖల అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ డ్రైవింగ్ లైసెన్స్ ఎల్ ఎల్ ఆర్ మేళా కార్యక్రమంలో డా. కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించే వారు ప్రభుత్వ చట్టపరమైన చర్యలకు గురికావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలకు డ్రైవింగ్ లైసెన్స్ అవసరంపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరూ సులభంగా ఎల్ ఎల్ ఆర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా ఈ ప్రత్యేక మేళాను కైకలూరులో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**అజాగ్రత్తే ఎన్నో కుటుంబాలకు శాపం** రోడ్డు ప్రమాదాల్లో ప్రతిరోజూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని కామినేని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రమాదాలను చూస్తే హృదయం పగిలిపోతుందని అన్నారు. కొందరు తమ అజాగ్రత్త కారణంగా ప్రాణాలు కోల్పోతుండగా, మరికొందరి నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, వాహన పరిమితికి మించి ప్రయాణించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి వాటి వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని తెలిపారు.

ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు.

**జరిమానా కంటే అవగాహన ముఖ్యం** హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై కేవలం జరిమానాలు విధించడం కంటే, వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కామినేని అధికారులకు సూచించారు. హెల్మెట్ లేని వారికి సమీపంలోనే హెల్మెట్ దుకాణాలు ఏర్పాటు చేసి, నాణ్యమైన హెల్మెట్లు కొనుగోలు చేసేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ సూచనకు సభలోని వారందరూ కరతాళ ధ్వనులతో మద్దతు తెలిపారు.ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండాలంటే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కామినేని శ్రీనివాస్ అన్నారు. "లైసెన్స్‌తో డ్రైవింగ్.. హెల్మెట్‌తో ప్రయాణం.. సురక్షితంగా ఇంటికి చేరడం" ప్రతి వాహనదారుడి లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ శాఖ, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ.22.64 కోట్లు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం...

### రహదారులు, పుష్కర ఘాట్లకు అభివృద్ధికి పెద్ద పీట - ఎమ్మెల్యే సత్యానందరావు...



**కొత్తపేట బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 10 నంది పత్రిక** కొత్తపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రూ.22.64 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం తెలిపారు. ఈ నిధులతో మొత్తం 41 పనులను చేపట్టనున్నట్లు తెలియజేశారు. రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని రహదారుల,పుష్కర ఘాట్ల అభివృద్ధికి ఈ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు.

**రోడ్డు మరియు భవనాల శాఖ....** ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో స్టేట్ హైవేలు, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్ల నిమిత్తం 3 పనులకు రూ.11.90 కోట్లను మంజూరు చేశారని, ఇందులో కొత్తపేట బోడిపాలెం వంతెన నుండి వానపల్లి శివారు రాయుడుపాలెం వరకు రహదారి బలోపేతం నిమిత్తం రూ.5.65 కోట్లు ,ఉచ్చిలి - బొబ్బర్లంక రహదారి నిర్మాణానికి రూ.5 కోట్లు, ఊబలంక పంచాయతీ పార్క్ నుండి టీటీడీ కళ్యాణ మండపం వరకు రహదారి మరమ్మతులకు రూ.1.25 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు.

**పంచాయత్ రాజ్ శాఖ...** పంచాయత్ రాజ్ శాఖ పరిధిలో 7 పుష్కర రోడ్ల పనులకు రూ.3.96 కోట్లు మంజూరయ్యాయన్నారు. జొన్నాడ,బడుగువానిలంక, మెర్లపాలెం, పేరవరం, వాడపల్లి, కొమరాజులంక తదితర గ్రామాల పుష్కర ఘాట్లకు చేరే సీసీ రోడ్లు, పార్కింగ్ ప్రాంతాలు, రహదారులను ఈ నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

**నీటి పారుదల శాఖ...** ఈ శాఖ పరిధిలో 31 పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులకు రూ.6.78 కోట్లు కేటాయించారుని, వశిష్ట, గౌతమి నదుల ఎడమ, కుడి గట్ల వెంబడి రాజవరం వెలిచేరు, వసంతవాడ, కట్టుంగ, నార్కేడిమిల్లి, అంకంపాలెం, జుత్తుగపాడు, గోపాలపురం, గంటి, బడుగువానిలంక, జొన్నాడ, ఆలమూరు, పేరవరం, వద్దిపర్రు, ఆత్రేయపురం, లొల్ల, వాడపల్లి, ఊబలంక, కొమరాజులంక, కొత్తపేట, వానపల్లి, వాడపాలెం, రావులపాలెం తదితర గ్రామాల పరిధిలో పుష్కర ఘాట్లు అభివృద్ధి చేయనున్నామన్నారు. వీటిలో జొన్నాడ పరిధిలో గౌతమీ ఎడమ గట్టుపై ఉన్న పుష్కర ఘాట్‌ను 21 మీటర్ల పొడవున ఏకీకృతం చేసేందుకు రూ.1.38 కోట్లు, వాడపల్లిలో 24 మీటర్ల పుష్కర ఘాట్ అభివృద్ధికి రూ.45 లక్షలు, గోపాలపురంలో 10 మీటర్ల ఘాట్ అభివృద్ధికి రూ.24.99 లక్షలు, ఉబలంకలో 8 మీటర్ల ఘాట్‌కు రూ.37.40 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. మొత్తంగా ఆర్అండ్‌బీ శాఖ నుంచి రూ.11.90 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.3.96 కోట్లు, నీటిపారుదల శాఖ నుంచి రూ.6.78 కోట్లు, మొత్తం రూ.22.64 కోట్లతో 41 పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు.

## రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుకు రూ.లక్ష లంచం

తెలంగాణ సచివాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు చేపట్టిన ట్రాప్ కలకలం రేపింది. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.2 లక్షల మెడికల్ రీయింబర్స్‌మెంట్ చెక్కును ఇప్పించేందుకు రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు అందిన ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. సచివాలయ ఆవరణలోని దేవాలయం సమీపంలో లంచం తీసుకుంటుండగా ఓ ఉద్యోగిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ లంచం తీసుకోవడంలో మరో ఉద్యోగి హస్తం కూడా ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు.. వారిద్దరినీ అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. వారిద్దరినీ నాంపల్లిలోని ఏసీబీ కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.2 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కు కోసం బాధితుడు సంబంధిత ఉద్యోగులను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో చెక్కును అందించేందుకు రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీకి ఫిర్యాదు అందింది. బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో ట్రాప్ నిర్వహించినట్లు సమాచారం. ఇందులో భాగంగా సచివాలయ ఆవరణలోని దేవాలయం వద్ద బాధితుడి నుంచి లంచం తీసుకుంటున్న సమయంలో ఉద్యోగిని అధికారులు పట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో సచివాలయంలోని సీఎంఆర్ఎఫ్ విభాగానికి సంబంధించిన సెక్షన్ ఆఫీసర్ వినోద్‌తో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాఘవేంద్రను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో మొదటి విడతగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రాఘవేంద్ర రూ.5 వేల నగదు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత మిగిలిన మొత్తంలో భాగంగా రూ.లక్ష తీసుకునే సమయంలో సీనియర్ అసిస్టెంట్/సెక్షన్ ఆఫీసర్ స్థాయి ఉద్యోగి ఏసీబీ ట్రాప్‌లో చిక్కినట్లు తెలుస్తోంది. ఈ లంచం వ్యవహారంలో ఎవరి ఆదేశాల మేరకు డబ్బులు డిమాండ్ చేశారు.. ఇంకా ఎవరైనా ఉద్యోగులు, అధికారులు ఇందులో భాగస్వాములుగా ఉన్నారా.. అనే కోణాల్లో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ట్రాప్ తర్వాత ఏసీబీ అధికారులు సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించిన విభాగంలో సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. బాధితుడి దరఖాస్తు, సీఎంఆర్ఎఫ్ మంజూరు ప్రక్రియ, చెక్కు విడుదలకు సంబంధించిన ఫైళ్లు, ఉద్యోగుల పాత్రపై వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. లంచం డిమాండ్ వెనుక మరెవరైనా రెగ్యులర్ అధికారులు ఉన్నారా అనే అంశంపైనా దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ట్రాప్‌లో పట్టుబడిన ఇద్దరు ఉద్యోగులను నాంపల్లిలోని ఏసీబీ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నట్లు సమాచారం.

# బిజినెస్

## ఆన్‌లైన్ కస్టమర్లకు గుడ్ న్యూస్.. ఏడు కీలక మార్పులు!




ఆన్‌లైన్ ద్వారా షాపింగ్ చేసే వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం, పారదర్శకతను పెంచడం కోసం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'వినియోగదారుల పరిరక్షణ (ఈ-కామర్స్ సవరణ) నిబంధనలు, 2026' ని ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు 2027 జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయిఈ నిబంధనల్లో ఆన్‌లైన్ షాపర్లు తెలుసుకోవాల్సిన 7 ముఖ్యమైన మార్పులు నిజమైన డిస్కౌంట్ ధరల వివరాలు, ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు ఏదైనా వస్తువుపై డిస్కౌంట్ ప్రకటించినప్పుడు, సవరించిన ధరతో పాటు దానికి ముందు ఉన్న 'అసలు ధర' ను స్పష్టంగా చూపించాలి. డిస్కౌంట్ ప్రకటించడానికి ముందస్తుగా గడిచిన 30 రోజులలో ఆ వస్తువు విక్రయించిన అత్యంత తక్కువ ధరనే అసలు ధరగా పరిగణించాలి. సెర్చ్ రిజల్ట్స్‌ను మేనిపులేట్ చేయడానికి వీల్లేదుయూజర్లు ఒక వస్తువు కోసం వెతికినప్పుడు ప్లాట్‌ఫామ్‌లు తప్పుదోవ పట్టించేలా సెర్చ్ ఫలితాలను కావాలని మార్చడం లేదా ర్యాంకింగ్‌ను ప్రభావితం చేయడం నిషేధం. స్పాన్సర్డ్ ప్రొడక్ట్స్‌పై స్పష్టత ఏదైనా ఉత్పత్తి ప్రకటన ద్వారా సెర్చ్ రిజల్ట్స్‌లో నిలిస్తే, దానిని 'స్పాన్సర్డ్' అని స్పష్టంగా సూచించాలి. దీనివల్ల వినియోగదారులు సాధారణ ఫైండింగ్స్‌కు, డబ్బు చెల్లించి చూపించే ప్రమోషనల్ ప్రొడక్ట్స్‌కు తేడాను సులభంగా గుర్తించగలరు. 'డార్క్ ప్యాటర్న్స్'పై కఠిన ఆంక్షలు వినియోగదారులను మోసం చేసేందుకు లేదా బలవంతంగా కొనుగోలు చేయించేందుకు ఉపయోగించే డిజిటల్ ట్రిక్స్ ('డార్క్ ప్యాటర్న్స్') ని నిరోధించేందుకు 2023 మార్గదర్శకాలను తప్పనిసరి చేశారు.

## ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ 2026 తేదీలు వచ్చేశాయ్!

ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్, వినియోగదారులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే తన వార్షిక 'బిగ్ బిలియన్ డేస్' సేల్ తేదీలను అధికారికంగా ప్రకటించింది. ఈ మెగా షాపింగ్ ఫెస్టివల్ ఈ ఏడాది అక్టోబర్ 9వ తేదీన ప్రారంభం కానుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులకు ఒక రోజు ముందుగానే, అనగా అక్టోబర్ 8 నుంచే ఈ సేల్ అందుబాటులోకి వస్తుంది. సాధారణ వినియోగదారులు అక్టోబర్ 9 నుంచి తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేయవచ్చు. అయితే, ఈ సేల్ ఎప్పుడు ముగుస్తుందనే విషయాన్ని సంస్థ ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి విక్రయాలు సుమారు రెండు వారాలు ఆలస్యంగా ప్రారంభం కానుండటం గమనార్హం. గతేడాది ఈ సేల్ సెప్టెంబర్ 23న మొదలైంది. ప్రాథమికంగా కొన్ని ఆఫర్ల వివరాలను ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది. ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డులతో జరిపే కొనుగోళ్లపై 10 శాతం తక్షణ డిస్కౌంట్ లభించనుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులకు ప్రత్యేకంగా 12 శాతం వరకు బ్యాంక్ ఆఫర్ ఉంటాయని సంస్థ తెలిపింది. వీటితో పాటు ప్రైస్ క్రాష్, బీబీడీ స్పెషల్,




స్టీల్ డీల్, డబుల్ డిస్కౌంట్, రష్ అవర్స్ వంటి పలు విభాగాల్లో ప్రత్యేక రాయితీలు ఉంటాయని పేర్కొంది. సేల్ ప్రారంభ తేదీ దగ్గరపడే కొద్దీ పూర్తిస్థాయి ఆఫర్ల వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## యాపిల్ సంచలనం- వచ్చేసింది తొలి ఫోల్డబుల్ ఐఫోన్ డ్యుయో!

టెక్నాలజీ దిగ్గజం యాపిల్ ఎట్టకేలకు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ల మార్కెట్‌లోకి అడుగుపెట్టింది. కాలిఫోర్నియాలోని కుపర్టినోలో జరిగిన 'సర్‌ప్రైజ్ అండ్ షైన్' ఈవెంట్‌లో తన మొట్టమొదటి ఫోల్డబుల్ ఫోన్ 'ఐఫోన్ డ్యుయో'ను ఆవిష్కరించింది. కొత్త సీఈవో జాన్ టెర్నస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఫోన్ డ్యుయోతో పాటు ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ మోడళ్లను కూడా విడుదల చేసింది.ఐఫోన్ డ్యుయో పుస్తకంలా మడతపెట్టే డిజైన్‌తో వస్తోంది. మడిచినప్పుడు 5.4 అంగుళాల బయటి డిస్‌ప్లే, తెరిచినప్పుడు 7.6 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ డిస్‌ప్లేతో ఇప్పటివరకూ ఇదే అతిపెద్ద ఐఫోన్ స్క్రీన్‌గా నిలిచింది. శక్తివంతమైన ఎ20 ప్రో చిప్, డ్యుయల్ బ్యాటరీ సిస్టమ్‌తో వస్తున్న ఈ ఫోన్ 'ఈసిమ్'కు మాత్రమే సపోర్ట్ చేస్తుంది. 48ఎంపీ మెయిన్ కెమెరా, 48 ఎంపీ అల్ట్రా వైడ్ కెమెరా దీని ప్రత్యేకతలు. 256 జీబీ బేస్ మోడల్ ధర 1,999 డాలర్లు (సుమారు రూ. 1.66 లక్షలు)గా ఉండగా, యాపిల్ చరిత్రలోనే ఇది అత్యంత ఖరీదైన ఫోన్‌గా నిలిచింది. అక్టోబర్ 16 నుంచి ప్రీ-ఆర్డర్లు ప్రారంభమై, అక్టోబర్ 23 నుంచి మార్కెట్లో అందుబాటులోకి రానుంది. ఈ



కార్యక్రమంలో ఐఫోన్ 18 ప్రో, 18 ప్రో మ్యాక్స్ మోడళ్లను కూడా లాంచ్ చేశారు. ఇవి కూడా ఎ20 ప్రో చిప్, మెరుగైన 48 ఎంపీ కెమెరా, మెరుగైన బ్యాటరీ లైఫ్‌తో వస్తున్నాయి. ఐఫోన్ 18 ప్రో ప్రారంభ ధర 1,199 డాలర్లు కాగా, ప్రో మ్యాక్స్ ధర 1,299 డాలర్ల నుంచి మొదలవుతుంది. వీటి ప్రీ-ఆర్డర్లు సెప్టెంబర్ 12న ప్రారంభమై, సెప్టెంబర్ 18 నుంచి అమ్మకానికి రానున్నాయి.వీటితో పాటు కొత్త హెల్త్ ఫీచర్లతో యాపిల్ వాచ్ సిరీస్ 12, యాపిల్ వాచ్ అల్ట్రా 4, యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్‌తో ఎయిర్‌పాడ్స్ 5ను కూడా కంపెనీ పరిచయం చేసింది.

## హర్షిత్ రాణాకు గాయం- రెండు కీలక టోర్నీలకు యశ్ ఠాకూర్!

ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. పేసర్ హర్షిత్ రాణా గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. అతడి స్థానంలో యశ్ ఠాకూర్‌ను ఎంపిక చేసినట్లు బీసీసీఐ గురువారం ప్రకటించింది. ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌తో పాటు 2026 ఆసియా క్రీడల్లోనూ హర్షిత్ స్థానాన్ని యశ్ భర్తీ చేయనున్నాడు. సెప్టెంబర్ 7న మ్యాచ్ సిమ్యులేషన్‌లో బౌలింగ్ చేస్తుండగా హర్షిత్‌కు 'రెక్టస్ ఫెమోరిస్ స్ట్రెయిన్' ఏర్పడింది. అంతకుముందు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో అతడు రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. కోలుకుంటున్న సమయంలో ఈ గాయం కావడంతో ఆఫ్ఘనిస్థాన్ సిరీస్, ఆసియా క్రీడలకు అతడిని తప్పించారు. ఈ ఏడాది హర్షిత్ గాయాలతో పలుమార్లు ఇబ్బందిపడ్డాడు. మోకాలి గాయం కారణంగా టీ20 ప్రపంచకప్‌కు దూరమైన అతడు శస్త్రచికిత్స తర్వాత ఐపీఎల్ 2026లోనూ ఆడలేకపోయాడు. జూన్‌లో పునరాగమనం చేశాడు. జులైలో ఇంగ్లాండ్ పర్యటనలో తొడ కండరాల గాయంతో మళ్లీ విరామం తీసుకున్నాడు. ఇక యశ్ ఠాకూర్ జులైలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్ ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. రెండు మ్యాచ్‌లు ఆడిన అతడు ఒక్కో మ్యాచ్‌లో రెండేసి వికెట్లు తీశాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్ సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో ఢిల్లీలో జరగనుంది. ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుంచి జపాన్ లోని ఐచి-నాగోయాలో




ప్రారంభం కానున్నాయి. భారత జట్టు క్వార్టర్ ఫైనల్‌ను సెప్టెంబర్ 28న ఆడనుంది. హర్షిత్ స్థానంలో రెండు జట్లలోనూ యశ్ ఠాకూర్‌కు చోటు దక్కింది.భారత్‌కు 2026 ఆసియా క్రీడల్లో నేరుగా క్వార్టర్ ఫైనల్ బెర్త్ లభించింది. ఎందుకంటే భారత్ 2023 హాంగ్‌జౌ ఆసియా క్రీడల్లో పురుషుల క్రికెట్‌లో స్వర్ణ పతకం సాధించి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. ఐసీసీ ర్యాంకింగ్ కారణంగా, ఈ టోర్నమెంట్ ఫార్మాట్‌లో భారత్‌తో పాటు పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు నేరుగా క్వార్టర్‌ఫైనల్ అవకాశం ఇచ్చారు. అందువల్ల భారత్ గ్రూప్ మ్యాచ్‌లు ఆడకుండా సెప్టెంబర్ 28న నేరుగా క్వార్టర్‌ఫైనల్ ఆడనుంది. ఆఫ్ఘనిస్థాన్ టీ20లకు భారత జట్టు: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, యశ్ ఠాకూర్. బుమ్రా, నితీశ్, వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్‌కు లోబడి అందుబాటులో ఉంటారు.

## 47 ఏళ్ల వయసులో ఇమ్రాన్ తాహిర్ అద్భుతం.. టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర!

వయసు కేవలం అంకె మాత్రమేనని, నైపుణ్యం, పట్టుదల ఉంటే ఎంత వయసైనా అడ్డంకి కాదని దక్షిణాఫ్రికా వెటరన్ స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ మరోసారి నిరూపించాడు. 47 ఏళ్ల వయసులో టీ20 క్రికెట్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు. అతని సమకాలీన క్రికెటర్లు ఎప్పుడో రిటైర్మెంట్ ప్రకటించగా, తాహిర్ మాత్రం ఇప్పటికీ తన స్పిన్ మాయాజాలంతో అబ్బురపరుస్తూనే ఉన్నాడు.కరేబియన్ ప్రీమియర్ లీగ్ (సీపీఎల్)లో గయానా అమెజాన్ వారియర్స్ తరఫున ఆడుతున్న తాహిర్, సెయింట్ లూసియా కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ అద్భుత ప్రదర్శన చేశాడు. కేవలం 17 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రోస్టన్ చేజ్ వంటి కీలక వికెట్ కూడా ఉంది. అతని స్పిన్ దెబ్బకు సెయింట్ లూసియా కింగ్స్ 119 పరుగులకే కుప్పకూలింది. అనంతరం గయానా జట్టు 18.3 ఓవర్లలో లక్ష్యాన్ని



ఛేదించి సునాయాసంగా విజయం సాధించింది.ఈ ప్రదర్శనతో 47 ఏళ్ల 167 రోజుల వయసులో టీ20 క్రికెట్‌లో ఐదు వికెట్లు తీసిన అత్యంత పెద్ద వయస్కుడైన ఆటగాడిగా తాహిర్ రికార్డు సృష్టించాడు. విశేషమేమిటంటే.. అతను తన సొంత రికార్డునే బద్దలు కొట్టాడు. 2025లో 46 ఏళ్ల వయసులో ఆంటిగ్వా అండ్ బార్బుడా ఫాల్కన్స్‌పై ఐదు వికెట్లు తీసి ఈ రికార్డును నెలకొల్పాడు. ఈ వయసులోనూ అతని ఉత్సాహం, ఫిట్‌నెస్ యువ ఆటగాళ్లకు ఆదర్శంగా నిలుస్తోంది.

# స్పోర్ట్స్

## పాక్ క్రికెట్ జట్టుకు చేదు అనుభవం.. శరణార్థులంటూ హోటల్ వద్ద నిరసనకారుల ఆందోళన




యునైటెడ్ కింగ్‌డమ్‌లో పర్యటిస్తున్న పాకిస్థాన్ అండర్-19 క్రికెట్ జట్టుకు ఒక విచిత్రమైన, ఇబ్బందికరమైన అనుభవం ఎదురైంది. వలసలకు వ్యతిరేకంగా నిరసన తెలిపే కొందరు ఆందోళనకారులు, ఈ యువ క్రికెటర్లను శరణార్థులుగా పొరబడి వారు బస చేస్తున్న హోటల్ వెలుపల గుమికూడారు. పోర్ట్స్‌మౌత్‌లోని మారియట్ హోటల్ వద్ద మంగళవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. కొంతమంది యువ ఆసియన్ పురుషులు ఒక కోచ్‌లో హోటల్‌కు వచ్చారని సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి. దీంతో సుమారు 30 నుంచి 50 మంది వరకు నిరసనకారులు హోటల్ వద్దకు చేరుకున్నారు. వారిలో కొందరు ముసుగులు ధరించి ఉన్నారు. ఈ గందరగోళానికి కారణం, గతంలో వలసదారులను తీసుకువచ్చిన కోచ్ కంపెనీయే.. క్రికెట్ జట్టును కూడా తీసుకురావడమని తెలిసింది. విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ జార్జ్ మ్యాడ్‌విక్ అక్కడికి చేరుకుని హోటల్ మేనేజర్, జట్టు కోచ్‌తో మాట్లాడారు. వారు పాకిస్థాన్ క్రికెట్ జట్టు అని ధ్రువీకరించడంతో, ఆందోళనకారులకు నచ్చజెప్పారు. "మీరు పొరపాటు పడ్డారు, వీరు క్రికెట్ జట్టు" అని చెప్పడంతో నిరసనకారులు కొన్ని నిమిషాల్లోనే అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు కూడా వచ్చి, ఎలాంటి నేరం జరగలేదని స్పష్టం చేశారు.ఈ ఘటనపై ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) స్పందించింది. పాకిస్థాన్ బోర్డుతో మాట్లాడి, జట్టు సంక్షేమం గురించి ఆరా తీసింది. పర్యటనలో మిగిలిన మ్యాచ్‌లకు భద్రతను సమీక్షిస్తున్నట్లు తెలిపింది. ఈ ఘటనను పలువురు ఖండించారు. కేవలం ఆసియా లేదా నల్లజాతి యువకులు గుంపుగా కనిపిస్తే చాలు శరణార్థులుగా అనుమానించడం ప్రమాదకరమని జాతి వివక్ష వ్యతిరేక సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com